https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 308 | కర్నూలు | బుధవారం, 20 మార్చి 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 08 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

# హిందూశక్తిని నాశనం చేసే కుట్ర







- ఇండియా కూటమి తీరుపై మండిపడ్డ మోడీ
- సేలం బిజెపి సభలో కూటమి నేతలపై ఆగ్రహం

సేలం, మార్చి19(శ్రీచక్ర):

శక్తికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్ష ఇండియా కూటమి మొత్తానికి ఆపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడులోని సేలంలో బిజెపి నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ కాంగ్రెస్‌తోపాటు దాని మిత్రపక్షమైన తమిళనాడులోని అధికార డిఎంకె హిందువులకు చెందిన శక్తిని నాశనం చేయాలని చూస్తున్నాయని, అయితే చివరకు ఆ పార్టీలే నాశనమవుతాయని మండిపడ్డారు. కాంగ్రెస్, డిఎంకె నాణానికి రెండు ముఖాలుగా ఆయన అభివర్ణించారు. ఆ రెండు పార్టీలదీ అవినీతి, వారసత్వ రాజకీయాల చరితని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆదివారం ముంబైలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శక్తిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలకు ప్రధాని దీటుగా స్పందిస్తూ తన దృష్టిలో ప్రతి తల్లి, కుమార్తె శక్తి రాపాలని, వారి భద్రత కోసం ప్రాణత్యాగానికైనా తాను సిద్ధని ప్రకటించారు. కాగా ఆదివారం తాను శక్తిపై చేసిన వ్యాఖ్యలపై రాహుల్ సోమవారం వివరణ ఇచ్చారు. తాను మతపరమైన శక్తి గురించి మట్లాడలేదని, అధర్మం, అవినీతి, అస్యతాలకు చెందిన శక్తి గురించి మట్లాడానని ఆయన తెలిపారు. కాగా..సేలం సభలో మోడీ ప్రసంగిస్తూ ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఇతర పతాల గురించి ఎన్నడూ తప్పుగా మాట్లాడరని, కాని హిందూ మతాన్ని దూషించడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం మొదలైందని, ఇండియా కూటమి ముంబైలో నిర్వహించిన తన మొదటి సభలోనే తన దురుద్దేశాలను బయటపెట్టుకుందని మోడీ విమర్శించారు. మనం శక్తి అని పిలుపుచుకున్న విశ్వాసాన్ని నాశనం చేస్తామని ఇండియా కూటమి ప్రకటించిందని, హిందూత్వంలో శక్తి అంటే ఏమిటో తమిళనాడులోని ప్రతి ఒక్కరికి తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడులో శక్తి అంటే కంచి కామాక్షి అమ్మవారు, మదుర మీనాక్షి అమ్మవార్లతోపాటు శక్తి పీఠం, సమయపురం మారియమ్మన్ వంటి స్త్రీ రూపంలో ఉన్న దేవతామూర్తులని అర్థమని ప్రధాని చెప్పారు. అంతేగాక హిందూ మతంలో శక్తి అంటే మాతృ శక్తి, నారీ శక్తి అని కూడా అర్థమని ఆయన వివరించారు. జాతపీయ కవి సుబ్రమణ్య భారతిని గుర్తు చేస్తూ భారత మాతను శక్తి స్వరూపిణిగా ఆయన పూజించారని, దేశ నారీ శక్తిని కూడా ఆరాధించారని ప్రధాని తెలిపారు. తాను కూడా శక్తి ఉపసాకుడినని మోడీ చెప్పారు. ఇ శక్తిని నాశనం చేస్తామని కాంగ్రెస్, డిఎంకెకు చెందిన కూటమి అంటోందని ఆయన ఆరోపించారు. అంతేగాక ఇండియా కూటమి నాయకులు కావాలనే పదేపదే హిందూ మతాన్ని అవమానిస్తుంటారని, బాగా ఆలోచించే వారు ఆ పని చేస్తుంటారని ప్రధాని దుయ్యబట్టారు. ఇతర మతాలు వేటినీ వారు దూషించరని, కాని హిందూ మతాన్ని తిట్టడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని ఆయన చెప్పారు. అందుకే తమిళనాడు సంస్కృతితో ముడిపడిన సెంగోల్‌ను పార్లమెంట్‌లో ప్రతిష్టించడాన్ని వారు వ్యతిరేకించారని, ఆయన ఆరోపించారు. శక్తిని అంతం చేయాలనుకున్న వారు తామే నాశనమైపోయారని మన పురాణాలు చెబుతున్నాయని, తమిళ నాడు ప్రజలు కూడా ఏప్రిల్ 19న శక్తి వ్యతిరేకులను అంతం చేయాలని పరోక్షంగారాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల తేదీని ప్రస్తావిస్తూ ప్రధాని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి జె జయలిత బతికున్న రోజుల్లో ఆమె పట్ల డిఎంకె ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. డిఎంకె నిజ స్వరూపం ఇదేనని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా డిఎంకె వ్యతిరేకించిందని ఆయన అన్నారు. ఈ కారణం గానే తమిళనాడులో మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయని ప్రధాని చెప్పారు. మహిళా వ్యతిరేకి అయిన డిఎంకెను ఎన్నికల్లో ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం నుంచి దూరం కాగానే దేశంలో 5జి స్థాయి కమ్యూనికేషన్ వచ్చిందని ఆయన చెప్పారు. అయితే డిఎంకె దృష్టిలో 5జి నిర్వచనం తమిళనాడులో ఒకే కుటుంబానికి చెందిన ఐదవ తరం పాలించడమేనని మోడీ విమర్శించారు. 2జి కుంభకోణానికి పాల్పడి డిఎంకె దేశానికి, తమిళనాడుకు అపఖ్యాతి తీసుకువచ్చిందని ఆయన అన్నారు. మోడీ తన ప్రసంగంలో 10 సంవత్సరాల క్రితం సేలం జిల్లాలో హత్యకు గురైన బిజెపి కార్యకర్త ఆడివి వి రమేష్‌ను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. 2013లో హత్యకు గురైన పార్టీ కార్యకర్త రమేష్‌ను తలచుకుని భావోద్వేగంతో ఆయన గొంతు మూగబోయింది. కొద్ది సేపటికి తేరుకున్న ఆయన పార్టీకి రమేష్ అందచేసిన సేవలను గుర్తు చేశారు. ఆడిటర్ రమేష్‌ను తాను మరవలేనని, దురదృష్టవశాత్తు రమేష్ మన మధ్యలో లేరని ఆయన చెప్పారు. పార్టీ కోసం రాత్రిపగలు కష్టపడ్డ రమేష్ మంచి వక్తని ఆయన తెలిపారు. హత్యకు గురైన రమేష్‌కు నివాళులర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. మోడీ తన ప్రసంగంలో తమిళ భాషను కూడా కీర్తించారు. కాగా..సభ ప్రారంభానికి ముందు ఓపెన్ రూఫ్ టాపు వాహనంలో సభా వేదిక వద్దకు వచ్చిన ప్రధానికి 11 శక్త అమ్మవార్లు ప్రత్యేక స్వాగతం పలికారు. ఎన్‌డిఎ కూటమి భాగస్వామ్య పక్షంలోని బహిష్కృత ఎఐఎడిఎంకె నాయకుడు ఓ పన్నీర్‌సెల్వన్, పిఎంకె వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్, ఎఎంఎంకె నాయకుడు టిటివి దినకరన్ తదితరులు ప్రధానికి స్వాగతం పలికారు.

## కాంగ్రెస్‌లో చేరిన వైసిపి ఎమ్మెల్యే

- టిక్కెట్ దక్కక పోవడంతో ఆర్థర్ కాంగ్రెస్‌లో చేరిక

విజయవాడ, మార్చి19(శ్రీచక్ర):



నంద్యాల జిల్లా నందికొట్కూరు వైసిపి ఎమ్మెల్యే టి.ఆర్థర్ మంగళవారం పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాను కప్పి సాదరంగా షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. 2019 ఎన్నికల్లో గెలిచిన ఆర్థర్‌కు వైసిపి ఇటీవల టికెట్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో ఆర్థర్ కాంగ్రెస్‌లోకి చేరారు. రానున్న ఎన్నికల్లో నందికొట్కూరు నుంచి హస్తం పార్టీ తరఫున ఆర్థర్ పోటీ చేసే అవకాశమున్నట్లు తెలుస్తుంది. మొత్తంగా ఎన్నికల ముందు అధికార వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. కర్నూలు జిల్లా నందికొట్కూరు వైసీపీ ఎమ్మెల్యే ఆర్థర్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం నాడు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి సమక్షంలో ఆర్థర్ హస్తం గూటికి చేరారు. కండువా కప్పిన షర్మిల పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాగా.. నందికొట్కూర్ నుంచి పోటీచేయడానికి వైసీపీ తరఫున ఆర్థర్‌కు టికెట్ దక్కలేదు. ఈయనకు హ్యాండిచ్చి దారా సుధీర్‌కు టికెట్ వైసీపీ ఇచ్చింది. ఆర్థర్ టికెట్ ఇవ్వొద్దని యువనేత బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి ఒకట్రెండు రోజులు తిష్టవేసి మరీ తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తికి టికెట్ ఇప్పించుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. గత ఎన్నికల్లో ఆర్థర్ విజయం కోసం కృషి చేసిన బైరెడ్డి.. ఇప్పుడు రివర్స్ అయ్యారు. టికెట్ రాకపోవడాన్ని తీవ్ర అవమానంగా భావించిన ఆర్థర్ ఎట్టి పరిస్థితుల్లో వైసీపీని ఓడించి తీరాలని కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో వైఎస్ ఫ్యామిలీతో ఉన్న పరిచయాలతో షర్మిలను సంప్రదించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ నెల 25న కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా రిలీజ్ కానుంది. ఈ జాబితాలో ఆర్థర్ పేరు ఉంటుందని ఆయన అభిమానులు, అనుచరులు ఆశిస్తున్నారు. అయితే టికెట్ హామీతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు తెలుస్తోంది. వాస్తవానికి టీడీపీలో చేరాలని అనుకున్నప్పటికీ ఇక్కడ్నుంచి అభ్యర్థి ఉండటంతో టికెట్ రాదని కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని అభిమానులు చెప్పుకుంటున్నారు.

## ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసు

**చంద్రబాబు బెయిల్ రద్దు విచారణ వాయిదా**

**ఏప్రిల్ 16కు వాయిదా వేసిను సుప్రీం కోర్టు**

న్యూఢిల్లీ, మార్చి19(శ్రీచక్ర):

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వచ్చే నెలకు సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఏప్రిల్ 16వ తేదీన ఈ పిటిషన్‌పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నట్టు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం పేర్కొంది.చంద్రబాబు కుటుంబం ఒక డైరీ పెట్టి... అందులో అధికారుల పేర్లు నమోదు చేస్తున్నట్లు చెపుతోందని, తాము అధికారంలోకి వస్తే... అందరిపై చర్యలు తీసుకుంటామని బెదిరిస్తోందని ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్ ప్రధాన ఉద్దేశం ఏమిటని ప్రభుత్వ న్యాయవాదులను జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు. బెయిల్ రద్దు చేయాలని కోరుతున్నట్లు ముకుల్‌రోహత్గి చెప్పారు. స్కిల్ కేసులో బెయిల్ మంజూరు తర్వాత... చాలా పరిణామాలు చోటు చేసుకున్నాయని, నిందితుడి కుటుంబ సభ్యులు అధికారులను, దర్యాప్తు సంస్థను బెదిరిస్తున్నారన్న ముకుల్ రోహత్గి అన్నారు. వెంటనే బెయిల్ రద్దు చేయడానికి అనేక కారణాలు ఉన్నాయని, తక్షణం విచారణ చేపట్టాలని ముకుల్ రోహత్గి కోరారు.కాగా ప్రభుత్వం లేవనెత్తిన ప్రతి అంశానికి తాము సమాధానం ఇస్తామని చంద్రబాబు తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశిస్తూ.. తదుపరి విచారణ మూడు వారాల తరువాత చేపట్టనున్నట్లు ప్రకటించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో హైకోర్టు చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ మరోసారి సుప్రీంకోర్టు విచారణ జరుపనుంది. చంద్రబాబుకు బెయిల్ మంజూరులో తమ వాదనలు, ఆధారాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిందన్న అంశాన్ని కోర్టు పరిగణలోకి తీసుకోలేదని సీఐడీ ప్రధానంగా పిటిషన్‌లో పేర్కొంది. స్కిల్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ అరెస్ట్ చేయగా.. ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో 50 రోజులకు పైగా రిమాండ్‌లో ఉన్నారు.. ముందు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు.. ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే.. దీంతో. స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టు మెట్లు ఎక్కింది.. ఆ పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం విచారణ జరిగింది. ఈ సందర్భంగా బెయిల్ రద్దుపై ఏప్రిల్ 16న పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని ధర్మాసనం పేర్కొంటి.. విచారణను వాయిదా వేసింది.

## తెలంగాణ ఎంపి సీట్లపై సిడబ్ల్యూసి చర్చ

**ఒకటి రెండు రోజుల్లో సీట్ల ప్రకటన**

న్యూఢిల్లీ, మార్చి19(శ్రీచక్ర):

ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మంగళవారం నాడు సమావేశం అయింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర సభ్యులు హాజరయ్యారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో కర్ణాటక, తెలంగాణ , గుజరాత్, మధ్యప్రదేశ్, చండీఘడ్, సిక్కిం , వెస్ట్ బెంగాల్, అండమాన్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల లోక్ సభ అభ్యర్థులపై కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ నుంచి టీపీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఇప్పటి వరకు రెండు జాబితాల్లో 82 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. తెలంగాణలో 17 లోక్ సభ స్థానాల్లో 4 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. 13 పార్లమెంట్ స్థానాలపై నేడు(మంగళవారం) సమావేశంలో చర్చించనున్నారు. సీఈసీ సమావేశంలో తెలంగాణలో దాదాపు 7 నుంచి 9 ఎంపీ స్థానాలపై ఏకాభిప్రాయం వచ్చే అవకాశం ఉంది. రెండ్రోజుల్లో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

# ఎస్‌బిఐ దోబూచులాట ఎవరి కోసం ?

గతంలో ఎన్నికల నిధుల సేకరణ అంతా గోప్యంగా జరిగేది. ఎవరు ఎంత ఎవరికి ఇస్తున్నారో తెలిసేది కాదు. ఇందులో వచ్చే సొమ్ము కొంత వ్యక్తుల జేబుల్లోకి వెళ్లేది. ఎన్నికల బాండ్లు వచ్చాక ఎవరు ఎవరెవరికి ఇస్తున్నారో తెలిసింది. ఇది బహిరంగ రహస్యం. దీంట్లో దాచాల్సిన అవసరం లేదు. ప్రతిదీ ప్రజలకు తెలియాల్సిందే. అలాంటప్పుడు ప్రభుత్వరంగ సంస్థగా ఉన్న అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాచాల్సింది కూడా ఏమీలేదు. బాండ్ల వివరాలను పదేపదే సుప్రీం ఆదేశించినా దాచిపెట్టడం ఎవరికోసం, ఎందుకోసం అన్నది తెలియాలి. ఇందులో అన్ని పార్టీల వారికి బాండ్లు ముట్టాయి. ఎవరు ఎంతెంత ఏ కంపెనీల నుంచి పొందారో కూడా తెలిసింది. అలాంటప్పుడు సుప్రీం ధర్మాసనం అడిగిన వివరాలను ఇంకా దాచిపెట్టాల్సిన అసవరం ఎస్‌బిఐకి లేదు. ఎందుకంటే సుప్రీం అడిగిన తరవాత అన్నీ ఇవ్వాల్సిందే. మళ్లీ మళ్లీ చీవాట్లు పెట్టించుకునే దాకా వ్యవహారం తేరాదు. ఇలా చేయడం వల్ల బ్యాంక్‌పై నమ్మకం పోతుంది. ఇంత గోప్యత పాటించే బ్యాంక్ వ్యవహారాలపై సామాన్యులకు నమ్మకం సన్నగిల్లుతుంది. ఏదయినా ఓపెన్ గా ఉండడం అవసరం. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన తరవాత కూడా ఎస్‌బిఐ వ్యవహరిస్తున్న తీరువల్ల ఇంతకాలం ఉన్న విశ్వసనీయత చెడిపోయే ప్రమాదం ఉంది.దేశీయ బ్యాంకింగ్ రంగంలో అగ్రస్థానంలో ఉంటూ ప్రపంచ జాబితాల్లోనూ చోటు సాధించిన ఈ బ్యాంకు ఎన్నికల బాండ్ల విషయంలో ఇలా వరుసపెట్టి సర్వోన్నత న్యాయస్థానంతో చివాట్లు తినడం సరికాదు. నిజాయితీ, పారదర్శకతలకు పెద్దపీట వేయాల్సిన ఈ సంస్థ, తనకు తానుగానే తప్పటడుగులు వేస్తున్నదో, పాలకుల ఒత్తిడికి లొంగిపోతున్నదో తెలియాల్సి ఉంది. ఒకవేళ పాలకులు అడ్డుపడితే కూడా నిర్భయంగా చెప్పుకోవాలి. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారంగా చూడాలి. తాజాగా ఎస్‌బిఐ వ్యవహరిస్తున్న తీరుతో ఆ బ్యాంకుతో దశాబ్దాల అనుబంధం ఉన్న సామాన్యులకు మాత్రం ఎంతో అవమానంగా ఉంది. ఏ దాత ఏ పార్టీకి ఎంత ఇచ్చారన్న కీలక సమాచారాన్ని తెలియచెప్పే యూనిక్ బాండ్ కోడ్స్ సహా తన వద్ద ఉన్న సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి అందచేయాల్సిందేనంటూ బ్యాంకును పదేపదే సుప్రీంకోర్టు ఆదేశించినా...అసంపూర్తి సమాచారంతో సుప్రీం ధర్మాసనం ఆగ్రహానికి గురయ్యింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు గౌరవప్రదమైన భాషనే ఉపయోగించినప్పటికీ, బ్యాంకు కొంత సమాచారాన్ని దాస్తున్నదనీ, తాను ఎంపిక చేసినదానిని మాత్రమే అందిస్తున్న దని, కీలకమైన లింకులను దాచిపెడుతున్నదని సుప్రీం వ్యాఖ్యలను బట్టి తెలుసుకోవచ్చు. ఎన్నికల సంఘానికి అంతా ఇచ్చేశానని, వీసమెత్తు సమాచారాన్ని కూడా దాచలేదని మార్చి 21వ తేదీ సాయంత్రం ఐదుగంటలలోపు బ్యాంకు చైర్మన్ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసుకోవాల్సి ఉంది. కోర్టు ఏది అడిగితే అది అందించడానికి బ్యాంకు సంసిద్ధంగా ఉందని దాని తరఫు న్యాయవాది హరీష్ సాల్వే అంటున్నారు కానీ, ఫిబ్రవరి 15 ఆదేశాలను అమలు చేయాలన్న ఉద్దేశం బ్యాంకుకు ఏ మాత్రం ఇష్టంలేదని ఆదిలోనే తేలిపోయింది.గత నాలుగేళ్ళలో అమ్మినబాండ్లు, వాటిని కొన్నవారి వివరాలు ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంక్ అందించాలని కోర్టు ఆదేశిస్తే, ఈ తీర్పు వెలువడిన మూడువారాలకు మళ్ళీ కోర్టుముందుకు వచ్చి, జూన్ 30వరకూ గడువు పెంచాలని ఎస్‌బీఐ విన్నవించుకోవడంలో అర్థం లేదని తేలింది. వివరాలు దాచాల్సిన అవసరం బ్యాంక్‌కు లేదు. విదేశీలు అడిగితే తప్ప వివరాలు దాచాల్సిన అవసరం బ్యాంకుఉకు లేదు. కానీ దేశ సర్వోన్నత న్యాయస్థానమే ఆదేశించినా దోబూచులాడడం అన్నది సరికాదు. సార్వత్రక ఎన్నికల్లోగా బాండ్ల రహస్యాన్ని బట్టబయలు చేయాలని, సమస్త వివరాలను ప్రజల ముందు ఉంచాలని సుప్రీంకోర్టు సంకల్పిస్తే, ఎన్నికలు ముగిసేవరకూ ఆ రహస్యాన్ని దాచాలని బ్యాంకు చూసింది. దీనిపై ఆగ్రహించిన సుప్రీంకోర్టు గడువు ఏ మాత్రం పొడిగించకుండా బ్యాంకును గట్టిగానే ఆదేశించింది. వివరాలు వెల్లడించాల్సిందేనని కొంత గట్టిగానే ఆదేశించింది. సుప్రీం ఆగ్రహంతో విధిలేక అది ఎన్నికల సంఘానికి సమాచారాన్ని అందించాల్సి వచ్చినప్పటికీ, కీలకమైన లింకులు లేకుండా చేసి, సర్వోన్నత న్యాయస్థానం తీర్పువెనుక స్ఫూర్తిని దెబ్బతీసే ప్రయత్నం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బ్యాంకు, ఎన్నికల సంఘం విడుదల చేసిన సమాచారం దేనికదిగా ఉంటూ ఏ పార్టీకి ఏ దాత ఎంత ఇచ్చాడన్న వివరాలను జతచేయగలిగే అవకాశం లేకుండా జాగ్రత్తపడ్డ తీరు అనుమానాలు రేకెత్తిస్తోంది. కంపెనీలకు, పార్టీలకు మధ్య బాండ్లతో ఏర్పడిన బంధం అనండి లేదా క్విడ్ ప్రోకో అనండి..అది ప్రజలకు తెలియాల్సి ఉంది. ఎందుకంటే ఏ కంపెనీకి అధికార పార్టీవారు ఫేవర్ చేస్తున్నారో కూడా తేలిపోతుంది. సుప్రీంకోర్టు ఈ ఎన్నికల బాండ్ల విధానాన్ని రద్దుచేయడానికి ప్రధాన కారణం ప్రతీదశలోనూ ఉన్న గోప్యతే. రాజకీయ పార్టీలకు గుప్తనిధులను సమకూర్చిపెట్టే ఈ విధానానికి కర్తగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టు ఏమిచెప్పినా, ఎంత మొత్తుకున్నా వివరాలు బట్టబయలు కకూడదని అనుకుంటోంది. వివిధ పారిశ్రామిక వేత్తల సంఘాలు సంస్థలు కూడా ఏవో కేసులు వేస్తూ, ప్రత్యేక అభ్యర్థనలు చేస్తూ కోర్టును ఇబ్బంది పెడుతున్నాయి. చివరకు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూడా బరిలోకి దిగారు. ఎన్నికల బాండ్లమీద కోర్టుకు ఎక్కి విజయం సాధించినవారు, ఆ వివరాలను వక్రీకరిస్తున్నారని, బాండ్ల లెక్కలను తారుమారు చేస్తున్నారని సోమవారం తుషార్ మెహతా కోర్టుకు ఫిర్యాదుచేశారు. కోర్టు తీర్పును అడ్డుపెట్టుకొని ఒక ఎజెండా ప్రకారం ప్రభుత్వాన్ని ఇబ్బందికి గురిచేస్తున్నారనీ, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన వాదన. ఎన్నికలబాండ్ల విధానాన్ని న్యాయస్థానం కొట్టివేయడం సార్వత్రక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికారపక్షానికి ఇబ్బంది కలిగించే విషయమే. అయితే సుప్రీం ఆదేశాలను తూచ తప్పకుండా అమలుచేయకుండా దాచిపెట్టే క్రమంలో ఎస్‌బిఐ వ్యవహరిస్తున్న తీరే ప్రభుత్వాన్ని అప్రదిష్టపాల్జేస్తున్నది. అనుమానాలకు తావిచ్చేలా చేస్తోంది.

# తమిళనాట కాలుమోపే లక్ష్యం

**నాలుగైదు ఎంపి సీట్లపై బిజెపి గురి**

**పావులు కదుపుతున్న కాషాయదళం**

**చెన్నై, మార్చి19(శ్రీచక్ర):**

తమిళనాడులో కాలుమోపేందుకు బీజేపీ వడివడిగా అడుగులు వేస్తోంది. ఈసారి కనీసం ఓ నాలుగైదు సీట్లు గెల్చుకోవాలని చూస్తోంది. 400కుపైగా లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పెట్టుకున్న కషాయ దళానికి దక్షిణాది రాష్ట్రాల్లో గెలుపు కచ్చితంగా అవసరమని భావిస్తోంది. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్న చందంగా తమిళనాట అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల కోసం బీజేపీ అధినాయకత్వం సరికొత్త వ్యూహం రచిస్తున్నది. తమిళనాడులో పోటీకి గవర్నర్ తమిళసై రాజీనామా చేసి మరోమారు రంగంలోకి దిగారు. గతంలో తమిళసై ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలుగా పని చేశారు. ఎక్కడ ఎలా వ్యూహం పన్నాలో ఆమెకు బాగా తెలుసు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో.. 400 ప్లస్ సీట్లను ఎన్డీయే టార్గెట్‌గా పెట్టుకుంది. ఇందుకోసం దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కచ్చితంగా అవసరమని భావిస్తోంది. ఈ క్రమం లోనే లక్ష్యం దిశగా..సీట్ల కేటాయింపుల విషయంలోనూ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. తమిళనాడులో ఇప్పటికే దినకరన్, మాజీ సీఎం పన్నీర్ సెల్వంతో బీజేపీ పొత్తు పెట్టు కుంది. అయితే తాజాగా ఎన్డీయే కూటమిలో చేరిన పాట్టాలి మక్కల్ కట్చి (పీఎంకే) కు 10 సీట్లను కేటాయించి ఆసక్తికర చర్చకు దారి తీసింది. పీఎంకే నిర్ణయంతో తమిళనాడు ప్రధాన ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకే (ఏఐఏడీఎంకే) లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత సీనియర్ రాజకీయ నాయకులలో ఒకరైన పీఎంకే వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్ పొత్తు, సీట్లపై చర్చలు బీజేపీతో కాకుండా ఏఐఏడీఎంకేతో జరపాలని అనుకు న్నారు. చర్చలు జరిపేందుకు ఏఐఏడీఎంకే ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి పళనిస్వామి వద్దకు ఓ దూతను పంపారు. అదే సమయంలో చెన్నైకి 120 కిలోమీటర్ల దూరంలోని తైలాపురంలో సమావేశమైన పీఎంకే అత్యున్నత స్థాయి కమిటీ బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. అన్నాడీఎంకేని కాదని బీజేపీతో పొత్తు పెట్టుకోవాలనే నిర్ణయాన్ని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ ప్రతిపాదించారు. ఆ పార్టీ ఏఐఏడీఎంకేతో తెగతెంపులు చేసుకుని బీజేపీతో పొత్తుతో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. పొత్తుపై పీఎంకే ప్రధాన కార్యదర్శి వడివేల్ రావణన్ మాట్లాడుతూ.. 'బీజేపీతో పొత్తు పెట్టుకుని లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొంటామని పీఎంకే వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్ అత్యున్నత స్థాయి కమిటీ సమావేశంలో ప్రకటించినట్లు తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని కూటమిలో చేరాలనే నిర్ణయాన్ని రామదాస్, ఆయన కుమారుడు అన్బుమణి సంయుక్తంగా తీసుకున్నారని' చెప్పారు. పీఎంకేలో బీజేపీతో పొత్తు పెట్టుకోవడంపై ఎలాంటి భిన్నాభిప్రాయాలు లేవని పార్టీ నేతలు వెల్లడించారు. అధికారిక ఎన్నికల ఒప్పందంపై సంతకం చేసేందుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై తైలాపురం వెళ్లనున్నారు. బీజేపీ కూటమిలో చేరాలని పీఎంకే తీసుకున్న నిర్ణయం, అధికార పార్టీ డీఎంకే, ప్రతిపక్ష పార్టీ ఏఐఏడీఎంకేలకు ధీటుగా బీజేపీ ఎదిగేందుకు.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం చేస్తున్నాయి. గతంలో బీజేపీ ఎన్డీయే కూటమిలో అన్నాడీఎంకే భాగస్వామిగా ఉండేది. అన్నామలై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్నాడీఎంకే నేతల అవినీతిపై ఆరోపణలు చేశారు. దాంతోపాటు దివంగత ముఖ్యమంత్రి జయలలితను విమర్శించడంతో ఇరు పార్టీల మధ్య విభేదాలు పెరిగాయి. ఈ క్రమంలోనే ఎన్డీయే కూటమి నుంచి వైదొలుగుతున్నట్లు అన్నాడీఎంకే ప్రకటించింది. ఈ క్రమంలో రాష్ట్రంలోని 15మంది మాజీ ఎమ్మెల్యేలు, ఒక ఎంపీని బీజేపీలో చేర్చుకుంది. తాజాగా, లోక్‌సభ ఎన్నికల్లో వన్నియార్ సామాజిక వర్గంలో దాదాపు 6 శాతం ఓటు బ్యాంకు ఉన్న పీఎంకేతో జతకట్టింది. ఉత్తర తమిళనాడులో ఓటు షేర్ పెంచుకోవాలని భావిస్తున్న బీజేపీకి పీఎంకేతో పొత్తు మరింత లబ్ది చేకూర్చుతుంది. దక్షిణ తమిళనాడు అంతటా ఆధిపత్య వర్గాలను ఆకర్షించడంలో అన్నాడీఎంకే నాయకులు ఓ పన్నీర్ సెల్వం, టీటీవీ దినకరన్‌ల మద్దతు కూడగట్టుకుంది. లోక్‌సభ ఎన్నికలే కాదు తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేసేలా మోదీ వరుస పర్యటనలు చేయడంతో పాటు, భారీగా నిధులు కేటాయించేందుకు కేంద్రం సిద్ధమైంది.

# ప్రాజావాణికి తాత్కాలిక బ్రేక్

**ఎన్నికల ఫలితాల తరవాత తిరిగి ప్రారంభం**

**హైదరాబాద్, మార్చి19(శ్రీచక్ర):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తరువాత తీసుకున్న నిర్ణయాలలో ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ప్రజావాణి కార్యక్రమానికి డిసెంబర్ శ్రీకారం చుట్టారు. అయితే ప్రజావాణి కార్యక్రమాన్ని కొన్ని రోజులపాటు నిలిపివేశారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు. మే 13న రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనున్నాది. జూన్ 4న ఓట్లు లెక్కించి, ఫలితాలు ప్రకటించనున్నారు. ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జూన్ 6న ఎన్నికల పక్రియ అధికారికంగా ముగుస్తుంది. దాంతో జూన్ 7 నుంచి తిరిగి ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా కొనసాగించనున్నట్లు నోడల్ అధికారి వెల్లడించారు. తమ సమస్యలు చెప్పుకునేందుకు ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చేవారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూముల సంబంధిత సమ్యలు, ధరణి, ఆరోగ్యం,నిరుద్యోగం అంశాలపైనే ప్రజలు ప్రభుత్వానికి ఎక్కువ వినతిపత్రాలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. వారానికి రెండు రోజులు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తోంది. మంగళవారం, శుక్రవారాల్లో కచ్చితంగా ప్రజావాణి నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలోనే నిర్ణయించారు. ఆ రెండు రోజుల్లో జ్యోతిరావ్ పూలే ప్రజాభవన్‌కు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకునేవారు.

## సాయం చేయడం అదృష్టం !
## (ఆధ్యాత్మికచింతన)

**తిరుమల, మార్చి19(శ్రీచక్ర):**

ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు.హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు- హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!

# ఢిల్లీ లిక్కర్ కేసులో ట్విస్ట్

**విచారణ చేస్తున్న జడ్జి ఆకస్మిక బదిలీ**

**న్యూఢిల్లీ, మార్చి19(శ్రీచక్ర):**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుని విచారిస్తున్న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ బదిలీ అయ్యారు. నాగ్‌పాల్ స్థానంలో న్యాయమూర్తి కావేరీ బవేజా నియమితులయ్యారు. ఢిల్లీ హైకోర్టు జ్యుడీషియల్ సర్వీసెస్‌లోని మరో 26 మంది న్యాయమూర్తులు కూడా బదిలీ అయ్యారు. అనూహ్యంగా జడ్జి నాగ్‌పాల్ కూడా బదిలీ కావడం గమనార్హం. మరోవైపు ఎమ్మెల్సీ కవితను ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ కలిశారు. కవితతో భేటీ అనంతరం ఈడీ కార్యాలయం నుంచి ఆయన వెళ్లిపోయారు.

## కమ్మ కార్పోరేషన్‌తోనే ఉపయోగం

**నిజామాబాద్, మార్చి19(శ్రీచక్ర):**

కమ్మ సామాజిక వర్గంలోని పేదలకు కమ్మ కార్పొరేషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలంగాణ కమ్మ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ రావు తెలిపారు. కమ్మ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కమ్మ సామాజిక వర్గానికి అండగా ఉండాలని కోరారు. కమ్మ వారు రాజకీయాల్లోకి రావాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చిందని చెప్పారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో స్వేచ్ఛ ఉందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్బంధ పాలన కొనసాగించారని మండిపడ్డారు. కేసీఆర్ మంత్రివర్గంలో మంత్రులు రబ్బర్ స్టాంపులుగా పని చేశారని విద్యాసాగర్ రావు ధ్వజమెత్తారు.

# మల్లారెడ్డి కాలేజీల్లో ఫీజుల దందా

**ఐటి దాడులు చేపట్టిన అధికారులు**

**హైదరాబాద్, మార్చి19(శ్రీచక్ర):**

బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లను ఎక్కువ ఫీజుకు యాజమాన్యం అమ్ముకుంటోందనే ఆరోపణలు రావడంతో ఐటి అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో 40 మంది విద్యార్థులను డిటెన్ చేయడంతో సోమవారం అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. లాభాపేక్ష కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లెక్కల్ని రికార్డుల్లో సక్రమంగా చూపించడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. మేనేజ్‌మెంట్ కోటా సీట్లను ఎంతకు అమ్ముకున్నారనే దానిపై ఐటి అధికారులు ప్రధానంగా ఆరా తీస్తున్నారు. ఏ విద్యార్థి ఎంత ఫీజు కట్టాడనే దానిపై ఫోకస్ పెట్టారు. కాలేజీ రికార్డులను స్వాధీనం చేసుకున్న ఐటి అధికారులు? వాటిని తమ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఇప్పటికే కాలేజీ మేనేజ్ మెంట్, సిబ్బందిని ఐటి అధికారులు ప్రశ్నించారు. బంధువుల పేర్లతో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్టు గుర్తించినట్టు సమాచారం. ప్రస్తుతం తనిఖీలు కొనసాగుతున్నాయి.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలి

- ఓట్ హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి
- జిల్లా కలెక్టర్ డా జి.సృజన

**కర్నూలు, మార్చి 19(శ్రీచక్ర):**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగానికి ప్రజలందరూ సహకరించాలని, ఓట్ హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం కృష్ణగిరి మండలం ఆలంకొండ, కటారుకొండ గ్రామల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్ర ఆవరణలలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తో కలిసి జిల్లా కలెక్టర్ డా జి.సృజన గ్రామ సభలు నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛగా, ఓటర్లు ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా, ఎవరికి నచ్చిన వారికి వారు ఓటు వేసుకునే విధంగా చర్యలు తీసుకుంటుందని, ఓటర్లు ఎవ్వరూ కూడా ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా స్వేచ్ఛగా వారికి నచ్చిన వారికి ఓటు వేసుకునే వాతావరణం కల్పించుట, భరోసా ఇవ్వడమే ఇక్కడికి రావడం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. పత్తికొండ నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ నుండి దూరం ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఈ గ్రామాల్లో ఉన్నాయని, ఎటువంటి అనివార్యమైన అనుకొని సంఘటనలు జరిగితే హెడ్ క్వార్టర్ నుండి రావడానికి సమయం పడుతుంది కాబట్టి బలగాలను ఏర్పాటు చేశామన్నారు. ఇతరులు ఎవ్వరైనా ప్రజల ఓటు హక్కును భంగం కలిగించుటకు ప్రయత్నించినట్లైతే గ్రామాల్లో ఉండే ప్రజలందరూ కూడా అటువంటి వారిని నిలిపివేసి వారి నుండి ఎవరి ఓట్ హక్కు కూడా భంగం కలగకుండా చూసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓట్ హక్కు అందరికీ సమానమే అని, ఎవ్వరికీ ఇష్టమైన వారికి వారు ఓట్ వేసుకునే స్వేచ్ఛ ఉంటుందని, వారి స్వేచ్ఛను వేరే వారు వచ్చి భంగం కలిగిస్తామంటే వ్యవస్థ చూస్తూ ఉండదని వారి పై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామస్తులకు కలెక్టర్ భరోసా కల్పించారు. ఇతరులకు ఎవ్వరికీ భయపడకుండా స్వేచ్ఛగా మీకు నచ్చిన వారికి ఓట్ వేసుకునే హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాల్లో 2200 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ప్రతి పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఈ విధంగా గ్రామ సభ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం లేదని ప్రతి నియోజకవర్గాల్లో సమస్యాత్మకంగా ఉన్న 2,3 పోలింగ్ కేంద్రాల వద్దకు మాత్రమే వెళ్లి అక్కడ ఉన్న ప్రజలకు ఎవరు భయపడవద్దు మేము ఉన్నాము మీరు ఎటువంటి భయాందోళనలకు గురి అవ్వొదు అనే భరోసా వారికి కల్పించడం జరుగుతుందన్నారు. స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఓట్ హక్కును వినియోగించుకొండి, ఇతరులు ఎవరు వేరే వారి ఓట్ హక్కును భంగం కలిగించకూడదని చెప్పాల్సిన అవసరం చాలా కొన్ని చోట్ల పోలింగ్ కేంద్రాలలో వస్తుందని, అందులో ఈ పోలింగ్ కేంద్రం ఒక్కటి అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా గ్రామస్థులు కూడా సహకరించాలని కోరారు. నడవలేని పరిస్థితుల్లో ఉండేవారికి వీల్ చైర్లు ఏర్పాటు చేయించాలని, ఆరోగ్య పరిస్థితులు ( గుండె జబ్బులు) తదితర లాంటివి ఉన్న వారిని క్యూ లైన్ లో వెనుక ఉంటే వారితో ఓటు ముందుగా వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలంకొండ గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా వీల్ చైర్లు ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అదే విధంగా వయసు పైబడిన వారు, ఆరోగ్య పరిస్థితులు సరిగా లేనివారితో కూడా క్యూ లైన్ లో ముందుగా ఓట్ వేయించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా గ్రామస్తులందరూ వారి ఓటు హక్కును ఎటువంటి భయభ్రాంతులకు గురి కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుటకు వారిలో భరోసాను కల్పించుట కొరకే ఇక్కడికి రావడం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. భద్రత కి సంబంధించి అన్ని రకాల భద్రతలను ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అదేవిధంగా ముఖ్యంగా మీలో మీరు ఎవరు కూడా గొడవ పడకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని గ్రామ ప్రజలను ఎస్పీ కోరారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, క్రిష్ణగిరి తహాసిల్దార్ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రంలో అస్వస్థకు గురైన విద్యార్థినీ సింధు





**పెద్దకడబూరు, మార్చి 19 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ లో టెన్త్ పరీక్షలకు హాజరైన సింధు మంగళవారం అస్వస్థతకు గురైంది. అకస్మికంగా కింద పడిపోయింది. అక్కడి అత్యవసర సేవల సిబ్బంది ప్రాథమిక చికిత్స చేసినా ఫలితం లేకపోయేసరికి 108 కు సమాచారం ఇచ్చి మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లో ఆదోనికి తరలించారు. ఎస్ఐ మహేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని సింధు బంధువులకు సమాచారం అందించి అంబులెన్స్ ద్వారా ఆదోని పంపారు. పరీక్షలు పూరయియ్యే వరకు విద్యార్థులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## టెన్త్ పరీక్షకు 20 మంది గైర్హాజర్





**పెద్దకడబూరు, మార్చి 19 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలోని జెడ్పీ పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్, కస్తూరి బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాలలో మంగళవారం జరిగిన టెన్త్ పరీక్షలలో భాగంగా హిందీ పరీక్షకు 20 మంది గైర్హాజర్ అయ్యారు. ఏపీ మోడల్ స్కూల్ లో 199 మంది విద్యార్థులకుగాను 193 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 217 మంది విద్యార్థులకుగాను 206 మంది, కస్తూరి బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో 81 మంది విద్యార్థులకుగాను 78 విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ - 2 రామమూర్తి వెల్లడించారు. ఏపీ మోడల్ స్కూల్ లో పరీక్షకు హాజరైన సింధు అస్వస్థతకు గురైందన్నారు. పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ఆరోగ్య విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# నేడు శ్రీ బంగారమ్మ అవ్వ దేవర మహోత్సవం





**పెద్దకడబూరు, మార్చి 19 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ బంగారమ్మ అవ్వ దేవర మహోత్సవం నేడు అనగా మంగళవారం అశేష భక్తవాహిణి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ బంగారమ్మ అవ్వ, శ్రీ సుంకలమ్మ దేవతల ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. సాయంత్రం అమ్మవారికి గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్ దంపతులు గ్రామ పెద్దల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే టీడీపీ రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి గ్రామ టీడీపీ నేతలతో కలిసి శ్రీ బంగారమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. రాత్రి అమ్మవారి విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం ఉదయం 8 గ్రామంలో ప్రతి ఇంటి నుండి అమ్మవారికి కుంబాలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. గ్రామ ప్రజలను చల్లగా చూడాలని, సకాలంలో వర్షాలు కురిసి గ్రామ రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో శాంతి నెలకొల్పాలని గ్రామ దేవతల ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేవర మహోత్సవానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. దేవర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ మహేష్ కుమార్ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 27న సీఎం ఎన్నికల ప్రచారంలో ప్రొద్దుటూరులో సభ

- ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారమే ప్రచారం సాగిస్తా
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మార్చి 19 (శ్రీచక్ర):**

తెలుగుదేశం పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేయకుండా ఓట్లడగాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను కేవలం తమ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాలు తెలపడంతో పాటూ గతంలో టిడిపి విస్మరించిన హామీలు, టిడిపి అభ్యర్థి చేయలేని అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లడుగుతానని, అసత్యాలు ఎక్కడా ప్రస్తావించనని వివరించారు. టిడిపి నాయకులు అలాగే చేయగలరా అని ప్రశ్నించారు. ఈ నెల 27వ తేదీన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం ఇడుపులపాయ నుండి ప్రారంభిస్తారని తెలిపారు. 21 రోజుల పాటు సాగే ఈ ప్రచారంలో తొలి రోజు బస్సు యాత్ర ఇడుపులపాయ నుండి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో మొదలై మధ్యాహ్నం ప్రొద్దుటూరు కు చేరుతుందని, అనంతరం సాయంత్రం బహిరంగ సభ వుంటుందని వివరించారు. 7 నియోజకవర్గాల ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగం చేస్తారని తెలిపారు. త్వరలోనే సభాస్థలి నిర్ణయిస్తామన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారమే తాను ప్రచారం కొనసాగిస్తున్నానని, ఆర్ ఓ ను అనుమతి కోరే యాప్ ఓపెన్ కాకపోవడంతో సమస్య ఏర్పడిందని, అందుకే వారి ఆదేశాల ప్రకారం ప్రచారం ఆపానని, తాను రాజ్యాంగ విలువలను గౌరవిస్తానని స్పష్టం చేశారు.



## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని విద్యార్థి సంఘాల వినతి




**ప్రొద్దుటూరు, మార్చి 19, (శ్రీచక్ర):**

ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్, పి.ఎస్.వై.ఎఫ్. రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కోరారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, ఈ విషయమై డిఈఓను కూడా కలిసి వినతిపత్రం అందించామని గుర్తు చేశారు. ఎక్కడా కాపీలకు ఆస్కారం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఓ పట్టణాధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రొద్దుటూరు ప్రస్తుత ప్రొద్దుటూరును చూసి ఓటు వేయండి




**ప్రొద్దుటూరు, మార్చి 19 (శ్రీచక్ర):**

గత ప్రొద్దుటూరు ను ప్రస్తుత ప్రొద్దుటూరు ను చూసి ఓటు వేయండి అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో గత 31 రోజులుగా జరుగుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం సాగింది. మంగళవారం వార్డు కౌన్సిలర్ పల్లా రమాదేవి, నాయకులు పల్లా సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే, ఆయన సతీమణి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఇంటింటికి వెళ్లి వైసీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు అందించిన సంక్షేమం, నియోజకవర్గంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు సారధ్యంలో, ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. తనను మూడవ సారి ఎమ్మెల్యే గా, జగన్ ను 2వ సారి సీఎంగా, మరోమారు అవినాష్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, వైసీపీ నాయకులు పాతకోట బలరామిరెడ్డి, రాయపురెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

- మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి





**ప్రొద్దుటూరు, మార్చి 19, శ్రీ చక్ర:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబునాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ప్రొద్దుటూరు మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని టీచర్స్ కాలనీలో ఆయన సమక్షంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి కల్లూరు ప్రవీణ్ రెడ్డి, గంగిశెట్టి చక్రవర్తి తో పాటు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని టిడిపి ప్రొద్దుటూరు నియోజకవర్గ అభ్యర్థి వరదరాజులరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వరదరాజులరెడ్డి మాట్లాడుతూ గత 5 సంవత్సరాల వైసీపీ పాలనలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని, ఆంధ్రప్రదేశ్ ను కాస్త అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ మానిఫెస్టో ను గమనించి, ప్రజలంతా రానున్న సార్వత్రిక ఎన్నికలలో తనను ప్రొద్దుటూరు ఎమ్మెల్యే గా గెలిపించి, రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ మహేశ్వర రెడ్డి, జనసేన నాయకులు మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటూరి నాగేశ్వరరావుకు జై... కొట్టిన కందుకూరు ఆర్యవైశ్యులు

**మూకుమ్మడిగా వైసీపీకి గుడ్ బై**



**కందుకూరు, మార్చి19 (శ్రీచక్ర) :**

ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరిక కందుకూరు పట్టణంలో ఆర్యవైశ్యులు, కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మూకుమ్మడిగా గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. కందుకూరు పట్టణంలోని 20వ వార్డు నందావారి వీధిలో ఈరోజు సాయంత్రం జరిగిన కార్యక్రమంలో.... చీదెళ్ల వేణుగోపాల్, గుర్రం అల్లూరయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు భారీ ఎత్తున పార్టీలోకి చేరగా, నాగేశ్వరరావు వారందరికీ సాదరంగా ఆహ్వానం పలికారు. ఆర్యవైశ్య కుటుంబాలన్నీ ఒక్కతాటిపై నిలిచి, ఇంటూరి నాగేశ్వరరావు విజయానికి కృషి చేసేలా నిర్ణయం తీసుకున్నామని, ఇకనుంచి తెలుగుదేశం పార్టీతోనే మా ప్రయాణమని వేణుగోపాల్, అల్లూరయ్య తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మీ కుటుంబాలలో తనను ఒక సభ్యుడిగా భావించి మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. మీకు అన్నివేళలా, అన్ని సందర్భాలలో పూర్తి అండగా ఉంటానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఇక శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని, అధికారంలోకి రాగానే కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపటం ఖాయమని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వార్డు అధ్యక్షుడు వడ్లమూడి చెంచు నారాయణ, ఆర్యవైశ్య నాయకులు కొత్తూరు వెంకట సుధాకర్, ముచ్చెల్లి ఉమామహేశ్వరరావు, కొత్త వెంకటేశ్వర్లు, కోటా కిషోర్, మోదడుగు శ్రీనివాసులు, కంకణాల వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి వరదరాజులు, మురారిశెట్టి సుధీర్, ఇస్కాల మధు, మురారిశెట్టి బాలాజీ, ఇస్కాల సురేంద్ర, వార్డు నాయకులు వలేటి వెంకటేశ్వర్లు, యోగేశ్వరరావు, గుమ్మా శివ, పట్టణ నాయకులు చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, నలబోతుల మురళి, పులి నాగరాజు, షేక్ రూబీ, దారం నారయ్య, అత్తంటి శివకృష్ణ, ముప్పవరపు వేణు, మేడా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను బొందల గడ్డగా మారుస్తున్న అక్రమార్కులు

- మట్టి మాఫియాపై చర్యలేవి


**కొండేపి, మార్చి19 (శ్రీచక్ర) :**



సింగరాయకొండ మండలం శాన%శీ%పూడి గ్రామంలో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి త్రవ్వకాలు అక్రమార్కులకు వంత పాడుతున్న సంబంధిత అధికారులు అక్రమ దందాకి వ్యవసాయ ట్రాక్టర్లు మట్టి తవ్వకాల్లో నిబంధనలకు నీళ్లు సింగరాయకొండపట్టణ%శీ% దిన దిన అభివృద్ధి అభివృద్ధి చందు తుండడ%శీ %పట్టణం గృహాల బహుల అంతస్తులు భవనాల నిర్మాణాల సర్వేగముగా జరుగుతుండడ%శీ%తో భావన నిర్మాణ అవసరాల దృష్టిలో యజమానుల అవసరాన్ని ఆసరాగా తీసుకున్న మట్టి అక్రమ వ్యాపారులు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో చెరువులులో అక్రమ మొర%శీ% దందా యదేచ్ఛగ కొనసాగిస్తున్నారు సహజ సంపదను కొల్లగొట్టి ఆదాయము వనరులుగా మార్చుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామం లో భూమిలో కొందరు అక్రమార్కులు అనుమతులు లేకుండానే వరం మట్టి తవ్వేస్తున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ రూ.1000 నుండి 1500రూ. వరకు వసూలు టిప్పర్లకు ఎత్తితే 4000 రూపాయలు వసూలు చేసుకుంటున్నారు చేసుకుంటున్నారు అక్రమార్కులు మూడు పువ్వులు ఆరుకాయలుగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్న పక్కన మట్టి వ్యాపారస్తులపై మైనింగ్ రెవెన్యూ అధికారులు వెంటనే చర్య తీసుకోవాలని స్థానిక ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## పవిత్ర రంజాన్ నెల సందర్భంగా మసీద్‌ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి

**యర్రగొండపాలెం, మార్చి 19(శ్రీచక్ర) :**






యర్రగొండపాలెం పట్టణ ముస్లిం మైనారిటీ సోదరులు మరియు మతపెద్దల ఆదేశాల మేరకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఈ నెల రోజులు యర్రగొండపాలెం పట్టణ మరియు యర్రగొండపాలెం మండల పరిధిలోని అన్ని మసీదుల వద్ద మైనారిటీలు అధికంగా ప్రార్థనలకు విచ్చేస్తున్న సందర్భంగా వారి సౌకర్యార్థం విన్నవిస్తూ యర్రగొండపాలెం ముస్లిం మైనారిటీ సోదరులు ఎస్పై గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది..! మరీ ముఖ్యంగా "ఎన్నికల కోడ్" వచ్చిన సందర్భంగా పవిత్ర రంజాన్ నెలలో వాటి సౌకర్యాలను విస్మరించకుండా మానవతా దృక్పథంతో చర్యలు చేపట్టవలసినదిగా కోరారు ...! యర్రగొండపాలెం పట్టణ /మండల పరిధిలోని అన్ని వార్డులు/ అన్ని గ్రామాల మసీదుల వద్ద పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి,మసీదు పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లి,పరిసరాలు శుభ్రంగా ఉంచేలా ఆదేశాలు ఇవ్వాలి, మసీదుల పరిధిలోని ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు సైడు కాలువలు, వాటి మురుగు శుభ్రం చేయాలి, సదరు మసీదు ప్రాంగణాల వద్ద సహేరి మరియు ఇఫ్తార్ల ద్వారా వచ్చిన వేస్టేజ్ (చెత్త) వేయుటకు పెద్ద కుండీలను ఏర్పాటు చేయాలి.మరియు ఆ చెత్తను ప్రతి రెండు రోజులకు ఒకసారి ఖాళీ చేయించాలా చూడాలని, మసీదు పరిసర ప్రాంతాలలోని పని చేయని విద్యుత్ దీపాలను వెంటనే మరమ్మత్తు చేయించాలి, అని యర్రగొండపాలెం మండల ఈఓర్డి ఈదుల రాజశేఖర్ రెడ్డి కి వినతిపత్రాన్ని అందించారు. .! ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ జబివుల్లా, జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సాబిర్ బాష,జిల్లా మైనారిటీ నాయకులు షేక్ ,వలి, షేక్ ,మునాఫ్, షేక్ ఖాసిం, షేక్ , షరిఫ్, టీవీఎస్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు..!

## వైఎస్ విశ్వసనీయతకు ప్రతిరూపం షర్మిల




**యర్రగొండపాలెం, మార్చి 19 (శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం:వైఎస్సార్ విశ్వసనీయతకు ప్రతిరూపం షర్మిళమ్మ, అని మోడి,బాబు,జగన్,పవన్ విష సర్పాలు,ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిళమ్మ కాళీయ మర్దనం మొదలైందని ఏపిసిసి సభ్యులు యర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు అన్నారు.మంగళవారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడి జగన్ బాబు పవన్ కాంగ్రెస్ పార్టీని చూసి భయపడడం కాకతాళీయం కాదు.షర్మిళమ్మ చేస్తున్న కాళీయ మర్దనంతో,ఓటమీ భయంతో,విషం కక్కుతున్నారనీ ఆయన అన్నారు.సైద్ధాంతిక యుద్ధమే ప్రధాన అంశంగా జరగబోతున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రత్యక్ష పరోక్ష మద్దతుదారులకు ఓటమి తప్పదనీ ఆయన వ్యాఖ్యానించారు.కేంద్రంలో ఇండియా అలయన్స్ నూటికి నూరుశాతం అధికారంలోకి రాబోతుందనీ ఆయన ధీమా వ్యక్తంచేశారు.నేరుగా ఓట్లు అడగలేని మోడి ఎన్డీఏ కూటమి పేరున,నేరుగా ఓట్లు అడగలేనీ బాబు పవన్ మోడి పేరున కాసేపు ఎన్డీఏ పేరున కాసేపు ఓట్లడుగుతూ ప్రజలనూ అయోమయానికి గురి చేస్తున్నారనీ ఆయన వ్యాఖ్యానించారు.సిస్టమాటిక్ గా అంధ్రప్రదేశ్ ను నాశనం చేసిన మోదీతో కలసి ఇప్పుడు సమిష్టిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామంటే నమ్మడానికి ప్రజల చెవిలో పువ్వులు పెట్టుకోలేదనీ,ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఖచ్చితంగా మోదీ బాబు జగన్ పవన్ లకు బుద్ధి చెపుతారనీ ఆయన అన్నారు.ఇసుక మాఫియా,మద్యం విక్రయాలు రూపేణా దోపిడి మాత్రమే కాక జగన్ మార్క్ అవినీతి అన్ని ప్రభుత్వ విభాగాల్లో వేళ్లూనుకొందనీ,మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ భారీ స్థాయిలో అవినీతికి పాల్పడడం,రాష్ట్రాన్ని అప్పుల సుడిగుండంలోకి నెట్టడం, స్వప్రయోజనాలకోసం రాష్ట్ర ప్రయోజనాలను ప్రక్కన బెట్టడం,మణిపూర్ ఘటన వంటి సందర్భాల్లో కనీసం సానుభూతి కూడా తెలియజేయలేని జగన్ మోహన్ రెడ్డి అవినీతిని అసమర్దతను ప్రజలంతా బాగా అర్దం చేసుకొన్నారనీ ఆయన అన్నారు.జగన్ పార్టీకి బుద్ధి చెప్పడానికీ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారనీ,ఎన్నికల మ్యానిఫెస్టో తనకు భగవద్గీత,బైబిల్,ఖురాన్ అని చెప్పిన జగన్ మద్యం విక్రయాలు నేరుగా చేయడమే అతని మోసపూరిత వైఖరికి నిదర్శనమని ఆయన అన్నారు.బాబూ పవన్ బిజేపీతో ప్రత్యక్ష పొత్తు పెట్టుకోడానికి,మోడి వెంట క్యూ కట్టడానికి వారి అజెండా సంక్షేమం,అభివృద్ధి కాదని కాంగ్రెస్ పార్టీ పగ్గాలు వైఎస్ షర్మిళ చేపట్టాక బాబూ జగన్ పవన్ భయం పట్టుకుందని,భయమే వారందరినీ ఏకం చేసిందనీ ఆయన అన్నారు.ఆంధ్ర ప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ పేరు వింటేనే వారికి భయమేస్తుంది.షర్మిళమ్మ కాంగ్రెస్ పార్టీ భాధ్యత చేపట్టిన నాటి నుండీ వెనుకబడి పోతామనే భయంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.ఎందుకంటే గడిచిన పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టేందుకు కట్టుకథలు ప్రచారం చేసి అధికారం చేపట్టిన బాబూ జగన్ పవన్ పదేళ్లు వెనక్కి తిరిగి చూసుకుంటే ఎంత ఘోరంగా విఫలమయ్యారో రాష్ట్ర పరిస్థితి చూస్తే వారికే అర్దం అవుతుంది. అందుకే ఎన్డీఏ అనే ఒక మతతత్వ కూటమి ప్రక్కలో చేరి ప్రజలనూ మోసం చేయాలని చూస్తున్నారనీ ఆయన వ్యాఖ్యానించారు.

# యర్రగొండపాలెంనియోజకవర్గ ఇన్చార్జి తాటిపర్తి, పరిశీలకులు వెన్నా ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైసీపీలోకి వలసలు

**యర్రగొండపాలెం, మార్చి19 (శ్రీచక్ర) :**

యర్రగొండపాలెం నియోజకవర్గ పరిశీలకులు వెన్నాహనుమారెడ్డి ,నియోజకవర్గ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున వైసీపీలో చేరిన యర్రగొండపాలెం,పుల్లలచెరువు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు ఈసందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు వెన్నాహనుమారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుంచి పెద్ద ఎత్తున పార్టీలో మాజీ సర్పంచ్ రావూరి సుబ్బారావు, కొర్రపోలు సుందరరావు, గోరంట్ల కనకరావు తదితరులు చేరారు అన్నారు. రాబోయే ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని,ఎమ్మెల్యే గా తాటిపర్తి చంద్రశేఖర్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన వెన్నా హనుమారెడ్డి,ఈ కార్యక్రమం లో పుల్లలచెరువు మండల నాయకులు మరియు యర్రగొండపాలెం మండల పార్టీ కన్వినర్ కొప్పర్తి ఓబులు రెడ్డి,ఒంగోలు మూర్తిరెడ్డి,ఉడుముల శ్రీనివాసరెడ్డి,జడ్పీటీసీ సభ్యులు చేదురి విజయభాస్కర్, ఎంపీపీ కిరణ్ గౌడ్, సర్పంచ్ అరుణాబాయ్ మరియు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డిని కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు




**కొండేపి, మార్చి19 (శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం నాయకులు - ఒంగొలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి రెండు రోజుల క్రితమే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు తనయుడు మాగుంట రాఘవ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరినందున వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం,శాలువాతో సత్కరించిన తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్, పాత సింగరాయకొండ పంచాయతీ టిడిపి ఉపాధ్యక్షులు కొట్టే జాలయ్య,బాపట్ల శివకుమార్ యాదవ్(చిన్న),మసనం నరేష్ యాదవ్,పిగిలి శ్రీనాథ్ యాదవ్,పాల్గొని మాగుంట రాఘవరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'బాబు షూరిటీభవిష్యత్తుకు గ్యారంటీ సూపర్ సిక్స్' కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



**యర్రగొండపాలెం, మార్చి19 (శ్రీచక్ర) :**

యర్రగొండపాలెం పట్టణంలోని బూత్ నెంబర్ 20 అధ్యక్షులు పమిడిమర్రి కిషోర్ పరిధిలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను నమోదు చేశారు. రాబోయే ఎన్నికలలో గూడూరి ఎరిక్షన్ బాబుని ఎమ్మెల్యేగా, చంద్రబాబు ని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం క్లస్టర్ ఇంచార్జ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్ తెలుగుదేశం పార్టీ ఎర్రగొండపాలెం మండలంఅధికార ప్రతినిధి చంటి ఎర్రగొండపాలెం మూడో వార్డు నెంబర్ చేదూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి కాంతమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన బొల్లా నరసింహారావు




**పామూరు, మార్చి19 (శ్రీచక్ర) :**

వైసిపి సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి మాతృమూర్తి కాంతమ్మ మంగళవారం చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ నరసింహారావు, మాజీ ఎంపిటిసి కోటిరెడ్డి, మాజీ ఎంపీపీ గుంటిపల్లి దశరదములు కాంతమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## పామూరు మండలంలో 22 కుటుంబాలు వైసీపీలో చేరిక

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వైసీపీ అభ్యర్థి దద్దాల





**పామూరు, మార్చి19 (శ్రీచక్ర) :**

పామూరు మండలం మార్కొండపురం పంచాయతీ అంక గోపాలపురం గ్రామానికి చెందిన 22 కుటుంబాలు వైసీపీలో చేరారు .ఈ సందర్భంగా వారిని వైసీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు చక్రాలుగా జగనన్న సుపరిపాలన సాగిందని అన్నారు. అలానే జగనన్న పరిపాలన చూసి వైసిపిలోకి వలసలు పెరుగుతున్నాయని అన్నారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పరిపాలన సాగాలని కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి నారాయణ యాదవ్ కనిగిరిలో గెలవాలని వైసీపీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారు బింగి మాలకొండయ్య, బింగి అంకయ్య, చిన్న వెంకయ్య, కామినేని మాలి,బింగి పెద్దన్న,కామినేని లక్ష్మయ్య,, కామినేని నాగేషు,కామినేని వెంకయ్య,చిన్న వెంకయ్య,కామినేని నాగార్జున,కామినేని నాగయ్య,బింగి కొండయ్య,గుజ్జులా అజయ్,బింగి నరసింహ,బింగి నారాయణ,చొప్పరపు నారాయణ, చొప్పరపు వేణుగోపాల్ ఈ కార్యక్రమంలో పామూరు మండల సీనియర్ నాయకులు రామిరెడ్డిమండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, పలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అంబటి కాంతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన చింతలచెరువు




**పామూరు, మార్చి19 (శ్రీచక్ర) :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి మాతృమూర్తి కాంతమ్మ మంగళవారం మధ్యాహ్నం చనిపోవడం జరిగింది. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి కాంతమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్టుకు మరో ఇద్దరు జడ్జిలు

**కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ**

**న్యూఢిల్లీ, మార్చి19(శ్రీచక్ర):**

తెలంగాణ హైకోర్టుకు కొత్తగా ఇద్దరు న్యాయమూర్తుల నియామకం జరిగింది. మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జిగా ఉన్న జస్టిస్ సుజయ్ పాల్, కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమీ భట్టాచార్య తెలంగాణ ఉన్నత న్యాయస్థానానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అను శివరామన్‌ను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు. సుప్రీంకోర్టు కొలీజియం గత నెలలో జస్టిస్ మౌసమీ భట్టాచార్య బదిలీకి సంబంధించి కేంద్రానికి సిఫారసు చేసింది. ఇక మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్ పాల్ తనను బదిలీ చేయాలని కొలీజియానికి విన్నవించారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల ఆధారంగా వీరి బదిలీకి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. 1967లో పశ్చిమ బెంగాల్‌లో జన్మించిన జస్టిస్ మౌసమీ భట్టాచార్య 1997లో న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. కోల్‌కతా, పట్నా, దిల్లీ, హైదరాబాద్ హైకోర్టుల్లో వాదనలు వినిపించారు. 2017 సెప్టెంబర్‌లో కోల్‌కతా హైకోర్టుకు అదనపు జడ్జిగా, 2019లో శాశ్వత జడ్జిగా నియమితులయ్యారు. జస్టిస్ సుజయ్ పాల్ 1990లో మధ్యప్రదేశ్ బార్ అసోసియేషన్‌లో పేరు నమోదు చేసుకున్నారు. 2011లో మధ్యప్రదేశ్ అదనపు జడ్జిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

## వైసిపి మేనిఫెస్టో కసరత్తు

**అమరావతి, మార్చి19(శ్రీచక్ర):**

2019 మేనిఫెస్టోను 99శాతం అమలు చేశామంటున్న వైసీపీ 2024 ఎన్నికల మేనిఫెస్టోను సిద్ధం చేస్తోంది. జగన్ చెప్పాడంటే చేస్తాడంతే నినాదంతో మేనిఫెస్టో రూపకల్పన చేస్తోంది. ఈసారి కూడా రైతులు, కార్మికులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికే పెద్దపీట వేస్తారని వైసీపీ వర్గాలు తెలిపాయి. వైసీపీ మేనిఫెస్టో ప్రకటన కొద్దిగా వాయిదా పడింది. ఈనెల 20న మేనిఫెస్టో ప్రకటించాలని భావించినా ఎన్నికల షెడ్యూల్ విడుదలతో వైసీపీ వ్యూహం మార్చుకుంది. మేనిఫెస్టోపై కసరత్తు తుదిదశకు చేరుకుంది. వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశమైన పార్టీ అధ్యక్షుడు జగన్ మేనిఫెస్టోతోపాటు ప్రచార రూట్‌మ్యాప్‌పై చర్చించారు. బూత్ కమిటీల ఎంపిక, పోల్ మేనేజ్‌మెంట్, ఎన్నికల వ్యూహాలపైనా ఫోకస్ చేశారు. వైసీపీ మేనిఫెస్టో రూపకల్పన ఇప్పటికే తుది దశకు చేరుకుందని సమాచారం. సిద్ధం సభల వేదికగా ప్రకటన ఉంటుందని ప్రచారం జరిగినా వాయిదాపడింది. త్వరలోనే పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా మేనిఫెస్టో ప్రకటన ఉంటుందని తెలుస్తోంది. గతంలో కంటే ప్రతి విషయం లోనూ అధిక లబ్ది కలిగించేలా మేనిఫెస్టో వుంటుందని వైసీపీ నేతలు చెబుతున్నారు.

# ప్రజలకు అండగా ఉంటానని వెల్లడించిన వైసీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి

**జీలుగుమిల్లి, మార్చి 19 (శ్రీచక్ర) :**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం పంచాయతీ గ్రామ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు,పోలవరం వైసిపి అభ్యర్థిని తెల్లం రాజ్యలక్ష్మి సమావేశం. మంగళవారం ఉదయం అంకన్నగూడెం గ్రామంలో ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనడానికి గ్రామానికి వచ్చిన తెల్లం బాలరాజు ఆయన సతీమణి తెల్లం రాజ్యలక్ష్మి లను గ్రామ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కలిశారు.ఈ సందర్భంగా పోలవరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు ప్రభుత్వంలో మూడు సంవత్సరాలు కరోనా ప్రభావం ఉన్నా సీ.ఎం జగన్ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారని తెలిపారు.ఏదైతే మీరంతా నమ్మి బాలరాజు అన్నకు ఓటువేశారో ఆయన మాట ఇచ్చినవి అన్నీ చేశారని అలాగే నన్ను కూడా వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదిస్తే మీకు మరింత సేవ చేసుకుంటానని తెలిపారు.ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ అంకన్నగూడెం పంచాయతీ ప్రజలు ఎప్పుడూ నన్ను,నాకుటుంబాన్ని గుండెల్లో పెట్టుకుని ప్రతీ ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ అందిస్తున్నారని,అలాగే ఇప్పుడు కూడా నాయకులు,కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరారు.నాయకులు,కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా మా కుటుంబం అండగా ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# దుష్ట పరిపాలన అంతమందించాలి

- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్



**ఉదయగిరి మార్చి 19 (శ్రీ చక్ర) :**

ఉదయగిరి మండలంలోని ప్రధాన పట్టణంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్ ఆయన అతిధి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసి పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడాలని అన్నారు. మంగళవారం నాడు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన జగన్ రెడ్డి కి ఇవే చివరి ఎన్నికలు అని తెలిపారు. నిత్యావసర సరుకుల ధరలు అమాంతంగా పెంచేసి పేదల కడుపులు కొట్టారన్నారు. ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని ఎక్కడ చూసినా నమ్మే స్థితిలో లేరన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికలలో వైసిపి ప్రభుత్వం కూకటి వేళ్ళతో పెగిలించకోని పోవడం తధ్యమన్నారు. ప్రజలంతా చంద్రబాబు వైపు చూస్తున్నారు అన్నారు. యువకుడు,ఉత్సాహ వంతుడైన ప్రజాసేవ చేయాలనే తపన ఉన్న నాయకులు, నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న యువ నాయకులు కాకర్ల సురేష్ ను ఉమ్మడి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నియమించారని తెలిపారు. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపే లక్ష్యంగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలతో స్థానిక నాయకులతో కార్యకర్తలతో మమేకమై దూసుకు వెళ్తున్నారని అంతేకాకుండా ఎన్నికల్లో వ్యవహరించాల్సిన అన్ని వ్యూహాలను సిద్ధం చేసుకున్నారని అన్నారు. టిడిపి నాయకులు,కార్యకర్తలు ఆశీస్సులు కొరకు గురువారం నాడు ఉదయం 10 గంటలకు కాకర్ల సురేష్ పరిచయ కార్యక్రమం ఇక్కడే నిర్వహించి ఉన్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి ఉదయగిరి మండలం నుండి టిడిపి, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు విశేషంగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆత్మీయ సభ





**తాడేపల్లిగూడెం, మార్చి19 (శ్రీచక్ర) :**

తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీ ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ మంగళవారం గౌడ సంఘం ఆత్మీయ సభ మరియు పెంటపాడు మండలం తెలుగుదేశం ఆత్మీయ సభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గౌడ సంఘం కులవృత్తుల వారు ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు ఆర్థికంగా కుటుంబానికి అండగా నిలబడటం కోసం వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వం మారిన వెంటనే వారి కొరకు ఇన్సూరెన్స్ పాలసీని తీసుకొస్తానని మాటిచ్చారు. అంతేకాకుండా తాడేపల్లిగూడెంలో గౌడ భవనం సగంలో ఆగిపోవడం తెలుసుకొని జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీ ఉమ్మడి అభ్యర్థి గా నన్ను గెలిపించిన వెంటనే ఇదే గౌడ మీటింగ్లో మాటిచ్చినట్టు ఆ కమిటీ హాల్ను పునరుద్ధరణ చేసి 2025 లో గౌడ నాయకులతో కలిసి ప్రారంభిస్తానని మాటిచ్చారు. అదేవిధంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ఏర్పాటు చేసిన తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ మరియు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో ఉమ్మడి పొత్తులో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి నీ ప్రకటించిన కానించి నా వెన్నంటే ఉంది బాబ్జి ఉమ్మడి పార్టీని ముందుకు తీసుకు వెళ్తూ జనసేన తెలుగుదేశం బిజెపి కార్యకర్తలతో సమిష్టిగా ముందుకు వెళ్లేలాగా కార్యచరణాలు చేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడవల నియోజకవర్గ ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# నా విజయానికి కృషి చేయండి





- ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా అండగా ఉంటాను
- క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయండి..! బూత్ స్థాయి నాయకులే పార్టీకి వారదులు ..!
- సార్వత్రిక ఎన్నికలకు జరగనున్న 54 రోజులే అత్యంత కీలకం..!
- బూత్ స్థాయి నాయకులతో నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..!

**ఉదయగిరి వింజమూరు మార్చి 19 (శ్రీ చక్ర)**

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసుకుని ప్రతి ఓటర్ ను గుర్తించి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించాలని ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని బొమ్మ రాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జలదంకి మండలం బూత్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.మండల కన్వీనర్ కె మధుమోహన్ రెడ్డి అధ్యక్షతన క్లస్టర్ ఇంచార్జి మండపల్లి మాల్యాద్రి సారధ్యంలో రైతు అధ్యక్షులు పి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో ఎనిమిది మంది యూనిట్ ఇన్చార్జీలు 47 మంది బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకొని ఓటర్ల కి దగ్గర కావాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు కి ఎన్నికల సంఘం వచ్చే నెల 15 వరకు అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని బూత్ కన్వీనర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జరగనున్న 54 రోజులు అత్యంత కీలకమని ఈ సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ కార్యాలయం నుండి మేనేజర్ మరియు ఇతర సిబ్బంది అందుబాటులో ఉంటామని ఎవరికి ఎలాంటి సందేహాలు, ఎదురైన తెలియపరచాలన్నారు. బూతు కన్వీనర్లు అందరికీ ఓటర్ల లిస్టు తో పాటు రెండు టీ షర్టు రెండు టోపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ ప్రచార కరపత్రాలు సూపర్ సిక్స్ పథకాల నమోనాతో కూడిన కార్డు తెలుగుదేశం పార్టీ సంచితో అందించారు. విలువైన సమాచారం సేకరించేందుకు తగిన రిజిస్టర్ అందజేశారు. మండలంలోని జనసేన బిజెపి నాయకులతో కలిసి బూతు కన్వీనర్ కమిటీని ఏర్పాటు చేసుకొని ముందుకు పోవాలన్నారు. తెలుగుదేశం గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. అలాగే బూతు స్థాయి నాయకులే పార్టీకి వారదులు అని ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి పార్టీని అధికారం లోనికి తీసుకురావాలన్నారు. ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఓటమిని జీర్ణించుకోలేక అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని పసలేని విమర్శలను పట్టించుకోవద్దన్నారు. మీకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా మాతో పంచుకోవాలని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా గెలవాలని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మనకు భవిష్యత్ అని తెలిపారు. బూతు స్థాయిలో మీ పనితీరును బట్టి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కనుక ప్రతి ఒక్కరు కష్టపడి విజయానికి తోర్పాటును అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్ చార్జీలు, బూత్ కన్వీనర్లు ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులను కించపరిస్తే సహించేది లేదు..!!

- ప్రెస్ క్లబ్ అత్యవసర సమావేశంలో వెల్లడి
- 23న జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం రోజున నేతలకు ఆల్టిమేటం



**తాడేపల్లిగూడెం, మార్చి19 (శ్రీచక్ర) :**

తాడేపల్లిగూడెంప్రెస్ క్లబ్ అత్యవసర సమావేశం మంగళవారం అధ్యక్షులు తమ్మిశెట్టి రంగ సురేష్ అధ్యక్షతన జరిగింది. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న సీపీఐ కపర్థి భవనంలో మంగళవారం ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఒక రాజకీయ పార్టీ సమావేశంలో జర్నలిస్టులను కించపరిచే విధంగా ఓ నేత అనుచితంగా మాట్లాడటంపై ఈ అత్యవసర సమావేశంలో ప్రధానంగా చర్చించారు. దీనిని సమావేశానికి హాజరైన జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా సభ్యులంతా సంఘటితంగా ఉండాలని తీర్మానించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగ సురేష్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు జర్నలిస్టులను కించపరిచే విధంగా, అవమాన పరిచే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. జర్నలిస్టులను కించపరిచే విధంగా ఇటీవల పలువురు నేతలు మాట్లాడటం తమ దృష్టికి వచ్చిందని అటువంటి విషయంలో తాము చూస్తూ ఊరుకోమన్నారు. ఇటు అధికార పక్షం అటు విపక్ష పార్టీలు ఇతర పార్టీ నేతలు నుంచి ఇటువంటివి జర్నలిస్టు మిత్రులకు ఇటీవల ఎదురయ్యాయని తెలిపారు. అలా కించపరిచే విధంగా, అవమానకరంగా మాట్లాడే వారు ఎంతటి వారైనా సరే ఉపెక్షించే పనిలేదన్నారు. ఈ విషయంపై తాడేపల్లిగూడెంలో ఈ నెల 23వ తేదీన ఏర్పాటు చేసే కోర్కెల దినోత్సవం రోజున తమ ఇబ్బందులను, సమస్యలను రాజకీయ పార్టీ నాయకుల దృష్టికి రాతపూర్వక ఆల్టిమేటంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే అదే రోజున జరగనున్న జర్నలిస్టుల హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు మాట్లాడుతూ రాజకీయ నాయకులు, అధికారులు పాత్రికేయులు పట్ల దురుసుగా, కించపరిచే విధంగా మాట్లాడటం సరైందికాదన్నారు. ప్రెస్ క్లబ్ నిర్వహించే సమావేశాలకు వరుసగా మూడు సార్లు హాజరుకాని జర్నలిస్టు కార్యవర్గ సభ్యులను వారి పదవులను నుంచి తొలగించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు అలాగే ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రెస్ క్లబ్ గ్రూప్ లో మెసేజ్ లు పెట్టే విషయంలో అడ్మిన్ లు మాత్రమే గ్రూపులో మెసేజ్లు పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి గజపతి వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు సుందరనీడి లక్ష్మయ్య మాట్లాడుతూ సంఘ సభ్యులు సంఘటితంగా ఉండాలన్నారు. క్లబ్ సభ్యులను కించపరిచే వారు ఎవరైనా సరే వారిపై ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యుడు కొల్లాటి మోషే, ప్రెస్ క్లబ్ కోశాధికారి శీలి రాజు, కార్యనిర్వహణ కార్యదర్శి సరికొండ రవి కుమార్ రాజు, మాజీ కార్యదర్శి మైలవరపు రవికిరణ్, ఉదయం ధ్వని బాలబాలాజీ, జర్నలిస్టు మిత్రులు అడపా ప్రకాష్, బోనగిరి దుర్గాప్రసాద్, శీలి మహేష్, సనపల భాను ప్రకాష్, బూర్గుల భాను శ్రీనివాస్ , గారపాటి ప్రసాద్, దేవ శివ, గంటా శివ, గంటా శ్రీనివాస్, షేక్ ఖాదర్ మొహిద్దీన్, కొత్తపల్లి గోపి చంద్, చింతకాయల దొరబాబు, సురగాల రాంబాబు, కళింగ లక్ష్మణరావు, ఉర్ల బాలకృష్ణ వర్ధన్, ఆంధ్రరేఖ ప్రసాద్, చిట్రోజు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# “ప్రశాంతమైన వాతావరణంలో రెండవ రోజు పదవ తరగతి పరీక్షలు”

**జీలుగుమిల్లి మార్చి 19 (శ్రీచక్ర) :**

జీలుగుమిల్లి మండలంలో రెండు పరీక్షా కేంద్రాలలో జరిగిన పదో తరగతి పరీక్ష రెండు సెంటర్లలో ప్రశాంత వాతావరణంలో జరిగాయి. జిల్లా పరిషత్ హై స్కూల్ జీలుగుగుమిల్లి సెంటర్లో 187 మందికి గాను 177 మంది హాజరైనారు. రెండో సెంటరైన బర్రింకలపాడు ఏపీఆర్ గిరిజన రెసిడెన్షియల్ స్కూల్లో 263 మందికి గాను 231 మంది హాజరైనారు ఇందులో భాగంగా రెండు సెంటర్ల మీద 42 మంది గైర్హాజరైనారని జీలుగుమిల్లి మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో 144 సెక్షన్ అమలులోవుంది. విద్యార్థుల కొరకు తాగునీటి సౌకర్యాన్ని మరియు మెడికల్ డిపార్ట్మెంట్ వారిని అందుబాటులో ఉంచామని తెలిపారు.

# జగనన్న హయాంలోనే నాయి బ్రాహ్మణులకు గౌరవం : మంత్రి కొట్టు

**తాడేపల్లిగూడెం, మార్చి19 (శ్రీచక్ర) :**

వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోనే నాయి బ్రాహ్మణులకు గౌరవం దక్కిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మునుపెన్నడు లేని విధంగా నాయి బ్రాహ్మణులను గౌరవించి సీఎం జగన్ వారికి ఎంతో గుర్తింపు తీసుకొచ్చారు అన్నారు. తెలుగుదేశం హయాంలో చంద్రబాబు నాయుడు నాయి బ్రాహ్మణులను అత్యంత అవమానకరంగా కించపరిచాడని విమర్శించారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం నాయి బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని గుర్తించి సముచిత స్థానం కల్పించారు అన్నారు. స్థానిక నాయి బ్రాహ్మణ కళ్యాణ మండపంలో మంగళవారం తాడేపల్లిగూడెం నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొట్టు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాదస్వరంతో భగవంతుడిని మేలుకొలిపే నాయి బ్రాహ్మణులకు తగిన గుర్తింపు ఇవ్వాలని తాను కోరగానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగీకారం ఇచ్చారన్నారు. దేవాలయాల వద్ద పని చేసుకునే నాయి బ్రాహ్మణులకు కనీసం 20 వేల రూపాయలు ఆదాయం వచ్చేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం తో సహా రాష్ట్రంలోని దేవాలయ ధర్మదాయ శాఖకు చెందిన అన్ని ఆలయాలలోనూ పాలకవర్గాలలో ఖచ్చితంగా ఒక సభ్యుడు నాయి బ్రాహ్మణుల నుంచి ఉండాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. దీంతో నేడు టిటిడితో సహా రాష్ట్రంలోని అనేక ఆలయాలలో పాలకవర్గ సభ్యుల్లో వారికి ప్రాతినిధ్యం దక్కిందన్నారు. అలాగే సెలూన్లకు 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ప్రతి ఏటా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ఇచ్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ఈ విధంగా వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ సామాజిక వర్గానికి ఎంతో మేలు చేశారన్నారు. తాడేపల్లిగూడెంలో నాయి బ్రాహ్మణులతో తనకు అవినాభావ సంబంధం ఉందని మంత్రి కొట్టు తెలియజేశారు. అందరూ ఐకమత్యంగా సామాజిక వర్గం అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికల్లో ఈ సామాజిక వర్గానికి మేలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోవాలని, జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని, తాడేపల్లిగూడెం నుంచి ఎమ్మెల్యేగా తనకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. మరొక ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్ సిద్ధవటం యానాదయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంఘం తరపున జగనన్నకు తోడుగా మేమంతా సిద్ధం అంటూ ప్రచార యాత్ర చేపట్టామన్నారు. తాడేపల్లిగూడెం నుంచి దానికి శ్రీకారం చుట్టామని తెలుపుతూ ప్రచార పత్రాలను విడుదల చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో చారిత్రాత్మకమైన నిర్ణయాలతో తమ సామాజిక వర్గానికి ఎంతో మేలు చేశారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తొండమల్ల పుల్లయ్య, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కార్పొరేషన్ డైరెక్టర్ మల్కాపురం కనకారావు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మున్నంగి కిరణ్ కుమార్, కార్పొరేషన్ డైరెక్టర్ పట్నాల గౌరీ గణపతి, తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించాలి!

- పొరపాటులకు తావులేకుండా ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించండి
- అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా







**రామచంద్రపురం, మార్చి19(శ్రీచక్ర) :**

పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా మార్గదర్శకాలు ప్రకారం ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రిటర్నిం గ్ అధికారులకు సూచించారు .మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు రిటర్నింగ్ అధికారులతో తాడేపల్లి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును అనుస రించి ప్రభుత్వ పబ్లిక్ ప్రైవేట్ బహిరంగ ప్రాంతాలలో హోర్డింగ్స్ కటౌట్లు వివిధ ప్రసార సామగ్రిని తొలగించాలని, ఈవీఎంల ర్యా %శీ%డమై జేషన్, పోలింగ్ సిబ్బంది శిక్షణలు సెక్షన్ 171 ప్రకారం ప్రవర్తన నియమావళి అమలు ప్రతికూల వార్తలపై తీసుకోవాల్సిన చర్యలు సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కా రం, ఇత్యాది అంశాలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసి అవగా హన పెంపొందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమాలు ప్రకారం రాజకీయ పార్టీల ప్రకటనలను బహిరంగ ప్రదేశాలలో కటౌట్లు హోర్డింగులు ద్వారా ఉన్నట్లయితే వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం జెండాలు బ్యానర్లు ఉండాలని ఆయన స్పష్టం చేశారు ఫ్లయింగ్ స్క్వాడ్లు స్టాటిస్టిక్స్ సర్వేలన్స్ టీములు మెగా వ్యవస్థ ను పటిష్టంగావించి డబ్బు మద్యం గిఫ్ట్ ఆర్టికల్స్ బల్కుగా రవాణా కాకుండా ఆధారాలు చూపని నిధులను నియమావళి ప్రకారం సీజ్ చేయాలని ఆదేశించారు .మొదటి రెండవ ఈవీఎం ర్యాండమైజేషన్ అనంతరం పోలింగ్కు ఈవీఎంలను సన్నద్ధం చేయాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గంలో 16 మందికి మించి అభ్యర్థులు పోటీలో ఉంటే రెండవ బ్యాలెట్ యూనిట్ ను సిద్ధం చేయాలన్నారు. ప్రతికూల వార్తలను ప్రతిరోజు ఉదయం గుర్తించి తగు చర్యలు చేపట్టాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదు లను 100 నిమిషాలలో పరిష్కరించాలని ఆదేశించారు. గోడల మీద రాతలు పోస్టర్లు ద్వారా ప్రచారం నిషిద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రలోభాలకు ఓటర్లను గురి చేస్తే ఆ యొక్క ప్రలోభాలకు గురి చేసే చిత్రాలను వీడియోలను లొకేషన్ను యాప్ లో పొందుపరిచి సమర్పిస్తే అధికారులు వెంటనే తగు చర్యలు చేపడతారన్నారు. స్వీప్ కార్యక్రమా ల ద్వారా ఓటర్లలో చైతన్యం తీసుకు రావాలని అందుకు రంగోలి వాకర్స్ అసోసియేషన్ ద్వారా టీషర్టు పై ఓటర్ లెన్స్ చైతన్యపరిచే రీతిలో ఓటింగ్ నినాదాలు ముద్రించి విస్తృత ప్రచారం కల్పించాలని,గాలిపటాల ఉత్సవం ద్వారా ప్రచార కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టి ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్,రాజోలు రిటర్నింగ్ అధికారులు, ముమ్మిడివరం రిటర్నింగ్ అధికారి మదన్ మోహన్ రావు పి గన్నవరం ఆర్వో శ్రీరామచంద్రమూర్తి ,రామచంద్రపురం ఆర్ఓ ఎస్ సుధా సాగర్, కొత్తపేట ఆర్వో ఎస్ వి వి సత్యనారాయణ, అమలాపురం ఆర్ వో జి కేశవర్ధన్ రెడ్డి, మండపేట ఆర్వో డి. ఎల్లారావ్, అమలాపురం పార్లమెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి ఎం ఝాన్సీ రాణి డి ఆర్ డి ఏ పి డి వి శివశంకర్ ప్రసాద్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి ఎస్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా గుత్తుల సిద్ధం!

- 22న నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు
- తన అనుచరులతో ప్రజల వద్దకు నేటినీ వెళ్ళనున్న గుత్తుల

**రామచంద్రపురం, మార్చి19(శ్రీచక్ర) :**



మే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తాను రామచంద్రపురం అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధంగా ఉన్నట్టు ప్రముఖ సీనియర్ రాజకీయ నేత గుత్తుల సూర్యనారాయణబాబు (సూర్యేంధనాథ్ )వెల్లడించారు. మంగళవారం రామచంద్రపురం పట్టణంలో సూర్య నారాయణ బాబు తన స్వగృహంలో స్థానిక విలేకరులతో మీడియా సమావేశం ఏర్పాటుచేసారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఏపదవీ లేకున్న నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నానని అన్నారు.ప్రస్తుతం ప్రకటించిన ప్రధాన పార్టీల అభ్యర్దులుపై నియోజకవర్గ ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పారు. ఓ పక్క స్థానికేతురుడు, మరో వైపు వారసుడేనా?అని ప్రజల్లో అసంతృప్తి ఉందని గుత్తుల ఈసందర్భంగా పేర్కొన్నారు.రామచంద్రపురం నియోజకవర్గంలో 30 సంవత్సరాలగా రాజకీయంగా పలు పదవులు అనుభవించి, పక్క నియోజకవర్గంలోకి వలసవెళ్లిన నాయుకుల్లాంటి వ్యక్తిని తాను కాదని గుత్తుల స్పష్టం చేసారు. అలాగే తాను ఇప్పటికే ఏడు సార్లు ఇక్కడ ఎన్నికల్లో ప్రదాన పార్టీల అభ్యర్థులుతో త్రిముఖపోటిలో తలపడటం జరిగిందని ,ముఖాముఖి పోటి ఉంటే తనసత్తా ఎప్పుడో తెలిసుండేదని గుత్తుల తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులపట్ల వ్యతిరేక ఉందని చెప్పుకొచ్చారు.గడచిన ఇదు సంవత్సరాలలో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిపొందిన వేణుగోపాలకృష్ణ నియోజకవర్గ ప్రజలపట్ల వివక్షత చూపి పలువుని అక్రమంగా కేసుల్లో ఇరికించారని ఎప్పుడూ తనవర్గం జోలికి లాలేదని తాను ,తనవర్గం నిబద్ధతతో ఉన్నామని చెప్పుకొచ్చారు .అలాగే ఈసారి ఏ గుర్తుపై పోటీ చేసినా ప్రజాభిమానంతో ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా తనసత్తా చాటుకుంటానని తెలిపారు.ఈసందర్భంగా మంగళవారం తన ఇంటినుంచి ఎన్నికల ప్రచారానికి తన అనుచరులతో శ్రీకారం చుట్టారు. అనంతరం గుత్తుల భారీగా తరలివచ్చిన తన వర్గీయులకు శ్రీసిటీ వద్ద వున్న అమ్మవారు ఆలయం వద్ద ఆత్మీయ విందు భోజనం ఏర్పాట్లు ఘనంగా చేశారు.కాగా ఇక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయుడు సూర్యప్రకాష్, టిడిపి-జనసేన-బిజేపి ఉమ్మడి అభ్యర్థిగా వాశంశెట్టి సుభాష్ ని ఆయాపార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటి వరకూ ఉమ్మడి అభ్యర్థి విషయంలో ఇక్కడ టిక్కెట్ కోసం ప్రయత్నం చేసినవారిలో పలువురుకి టిక్కెట్ దక్కకపోవడంతో ఆయా సామాజిక వర్గాల్లో ఇంకా తమప్రత్నాలుకొనసాగిస్తుడగా మరోపక్క వారి అభిమానులు స్వతంత్ర అభ్యర్థులుగా దించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇక్కడ రామచంద్రపురం అసెంబ్లీకి నాడు టిక్కెట్ దక్కని ఆశావహులు స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలో దిగి ప్రధాన పార్టీల అభ్యర్థులపై విజయం సాధించిన సందర్భాలు ఉండటంతో ఇక్కడ పలువురు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగే ఆలోచనల్లో ఉన్నట్ల సమాచారం.



## తోట నరసింహం వెంటే మేము- ఇర్రిపాక సర్పంచ్, ఎంపీటీసీలతో పాటు పలువురు కార్యకర్తలు



**కిర్లంపూడి, మార్చి19(శ్రీచక్ర) :**

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వీరవరంలో జగ్గంపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం,యువ నాయకుడు తోట రాంజీలను వారి స్వగృహంలో జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామ సర్పంచి తిర్రి దేవి వీరబాబు,ఇర్రిపాక ఎంపీటీసీ మరియు మండల వైస్ ఎంపీపీ కె.నాగలక్ష్మిల ఆధ్వర్యంలో సుమారు 100 వైసీపీ మంది కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రస్తుత ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కాదని వైసీపీ అభ్యర్థిగా తోట నరసింహంను ప్రకటించడంతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి వైసీపీ శ్రేణులను ఎన్నికలకు సమయత్వం చేస్తున్నారు.ఇందులో భాగంగా ఇర్రిపాక నేతలు తోట నరసింహం గెలుపుకు కంకణ బద్దులై పని చేస్తామని తామెప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉంటామని,త్వరలో ఇర్రిపాకలో వారి స్థాయిలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు.తోట నరసింహం మాట్లాడుతూ గతంలో తాను ఇర్రిపాక,మామిడాడ తదితర గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని,సీఎం జగన్ మరొకసారి మీకు సేవ చేసే అవకాశం కల్పించారని,మీరందరూ మరొకసారి ఆశీర్వదిస్తే తోట నరసింహం ఎప్పుడు అందుబాటులో ఉంటాడని హామీ ఇచ్చారు.మీ గ్రామాల్లో ఉన్న సాగునీటి సమస్యను వెంటనే పరిష్కారం చేయడానికి కృషి చేస్తానన్నారు.

## నడిరోడ్డుపై కుప్పకూలిన వ్యక్తి

**తీరా చూస్తే అప్పటికే మృతి**

**హైదరాబాద్, మార్చి19(శ్రీచక్ర):**

చావు ఏ రూపంలో వస్తుందో తెలియటం లేదు. నిక్షేపంగా నడి రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తి.. ఒక్కసారి కుప్పకూలిపోయాడు. తీరా చూస్తే అప్పటికే చనిపోయాడు. ముందూ వెనకా వెళుతున్న వారు షాకయ్యారు.. హైదరాబాద్ సిటీలోని రాజేంద్రనగర్ ఏరియాలో జరిగిన ఈ ఘటన అందర్నీ షాక్ కు గురి చేసింది. బెంగళూరుకు చెందిన కిషోర్ కిషన్ అనే వ్యక్తి.. ఓ ఫార్మా కంపెనీలో ఆఫీస్ మేనేజర్ గా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో.. రాజేంద్రనగర్ ఏరియాలోని డైరీ ఫార్మ్ చౌరస్తాలో నడుచుకుంటూ వెళు తున్నాడు. రోడ్డుపై నడుస్తూ వెళుతున్న సమయంలో తీవ్ర గుండెపోటుతో.. రోడ్డుపై కుప్పకూలిపోయాడు. కిషోర్ కిషన్ స్పృహ తప్పి పడిపోయడేమో అని అతని లేపేందుకు స్థానికులు ప్రయత్నం చేశారు. ఎంతకీ కిషోర్ స్పృహ లోకి రాకపోవడంతో ఇదేమైనా గుండెపోటు కావచ్చు అని సీపీఆర్ అందించి బ్రతికించే ప్రయత్నం కూడా చేశారు. అప్పటికే స్థానికులు 108 సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. కాసేపటికే అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది కిషోర్ చనిపోయినట్లుగా నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు కిషోర్ కిషన్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

శ్రీచక్ర
రాజమండ్రి

# ప్రభుత్వ ఆరోగ్య సురక్ష శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి!






- కాకినాడ జిల్లా వైద్యాధికారి నరసింహ నాయక్.

**రామచంద్రపురం, మార్చి19(శ్రీచక్ర) :**

ప్రభుత్వం ప్రజల కొరకు విరివిగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య సురక్షా శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరసింహ నాయక్ కోరారు. మంగళవారం ఆరోగ్య సురక్షా కార్యక్రమములో భాగంగా గొల్లపాలెం సచివాలయం -2లో గొల్లపాలెం పిహెచ్ సి వైద్యురాలు డాక్టర్ సౌజన్య ఆద్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి కాకినాడ జిల్లా వైద్యాదికారి నరసింహ నాయక్ విచ్చేశారు. ఈసందర్భంగా శిభిరంలో ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆయన శిబిరానికి హాజరైన వైద్యులు,సిబ్బంది, పలు చూచనలు చేసారు.కాగా శిబిరంలో రోగులకు వివిధ రకముల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రక్త, నీరుడు, వివిధ రకములయిన జ్వరముల పరీక్షలు, ఈసిజి, రక్తపోటు , ఇతర పరీక్షలు నిర్వహించి, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు ఉచితంగి అందజేశారు. వైద్య శిబిరములో గొల్లపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఇద్దరు వైద్యులుతో పాటు ముగ్గరు ప్రత్యేక వైద్యులు, నేత్ర ఇతర దీర్గకాలిక సంబదిత వ్యాదులు గల రోగులకు చికిత్స అందజేసారు. ఈ వైద్య శిబిరములో 109 మంది రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 9 మందిని మెరుగైన వైద్య సేవల నిమిత్తం కాకినాడ తరలించారు.ఈశిభిరంలో గొల్లపాలెం పిహెచ్ సి వైద్యాదోకారులు ఎన్.సౌజన్య, సి.శ్రేయ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,తదితరులు సేవలందించారు.




# రాష్ట్రానికి చంద్రబాబు లాగా ప్రజలకు మంచి చేసే నాయకుడు కావాలి





- జగన్ లాగా ప్రజలకు మోసం చేసే నాయకుడు వద్దు గౌరు చరిత రెడ్డి

**పాణ్యం, మార్చి 19 (శ్రీచక్ర) :**

పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల కేంద్రం రెండవ రోజు బీసీ కాలనీ లో సూపర్ సిక్స్ బాబు డోర్ టు డోర్ "శంఖారావం" కార్యక్రమంలో భాగంగా టీడీపీ, జనసేన శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమం లో గడిగరేవుల గ్రామనికీ చెందిన వైసీపీ పార్టీ నుండి ముఖ్య నాయకులు నగరి శంకర్,పార్వతమ్మ, తెలుగు లక్ష్మమ్మ సుజాతతో పాటు 20 కుటుంబాలు గ్రామ అధ్యక్షుడు కంది శీను ఆధ్వర్యంలో చరితమ్మ సమక్షం లో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేశం సత్యనారాయణ రెడ్డి,మండల నాయకులు మాజీ ఎంపీపీ మంచాల కట్ట శ్రీనివాస్ రెడ్డి,బుజునూరు పంట రామచంద్రారెడ్డి, సీతారామి రెడ్డి,మైనారిటీ నాయకులు బిలకల గూడూరు రఫీ,ఫరూక్, బొల్లారం మాజీ సర్పంచ్ బొల్లారం మాజీ సర్పంచ్ సుభద్రమ్మ,పెసరవాయి వడ్డు లక్ష్మీదేవి, కరిముద్దేల ఈశ్వర్ రెడ్డి శివారెడ్డి మంచాలగడ్డ ప్రతాపరెడ్డి,మరియు టీడీపీ, జనసేన తదితరులు పాల్గొన్నారు.

# అధికారం పోయేముందు హత్యా రాజకీయాలు

**ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకోవాలి**
**టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు**

**అమరావతి, మార్చి19(శ్రీచక్ర):**

రాష్ట్రంలో రాజకీయ హింస, శాంతి భద్రతలపై ఎలక్షన్ కమిషన్ తక్షణమే దృష్టి పెట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. మరో 50 రోజుల్లో కుర్చీ దిగి ఇంటికి పోయే ముందు కూడా జగన్ హింసా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. గిద్దలూరులో టీడీపీ కార్యకర్త మూలయ్య, నంద్యాలలో ఇమామ్ హుస్సేన్ హత్యలను అధినేత ఖండించారు. గిద్దలూరు లో టీడీపీ కార్యకర్త మూలయ్య, నంద్యాలలో ఇమామ్ హుస్సేన్ హత్యలపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల వేళ వైసీపీ మరింత రాజకీయ హింసకు దిగుతోందని అన్నారు. ఓటమి భయంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్తలపై (÷ఆఖ ం఻బితిలతిబబిబ) దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. 'ప్రజాగళం' సభకు వచ్చారన్న కారణంతో గిద్దలూరు నియోజకవర్గం, గడికోటకు చెందిన మూలయ్యను గొడ్డళ్లతో నరికి దారుణంగా చంపేశారన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్ అనే 21 ఏళ్ల యువకుడిపై కత్తులతో దాడి చేసి బలి తీసుకున్నారని అన్నారు. మాచర్లలో టీడీపీ కార్యకర్త సురేష్ కారును తగలబెట్టారని తెలిపారు. ఈ మూడు ఘటనలపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ చీఫ్ డిమాండ్ చేశారు. వైసీపీ గూండాల హత్యా, ఫ్యాక్షన్ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి వైసీపీకి అత్యంత అనుకూలమైనవారే అని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్న ముగ్గురు ఎస్పీల అండ చూసుకునే వైసీపీ గూండాలు చెలరేగుతున్నారన్నారు. కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలపై తక్షణం దృష్టి సారించాలని కోరారు. ఎన్నికల ముంగిట పెచ్చురిల్లుతున్న రాజకీయ హింస, శాంతి భద్రతల పరిస్థితిపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు కోరారు.

## కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు!

- ఫుడ్ సేఫ్టీ అధికారి దుర్గాప్రసాద్ హెచ్చరిక




**రామచంద్రపురం, మార్చి19(శ్రీచక్ర) :**

ఆహార పదార్థాలలో కల్తీకి పాల్ప డితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారి పి. కేశవ దుర్గ ప్రసాద్ కల్తీ దారులను హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీపై మంగళవారం స్థానిక రామచంద్రపురం శ్రీ అక్షయ ఇన్ లో వ్యాపారులకు ఆహార భద్రత పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. లేనిపక్షంలో అపరాధ రుసుం విధించటం జరుగుతుందన్నారు. కల్తీ ఆహారం ద్వారా ఏ వ్యక్తికైనా ప్రాణహానీ జరిగితే రూ.10 లక్షల జరిమానా విధించటం జరుగుతుందని చెప్పారు. ఆహార పదార్థాల అమ్మకాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలనుఈసందర్భంగా వివరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ ప్రవీణ్ కుమార్ , ఫోస్టాక్ జోనల్ హెడ్ గంధం ఆనంద్ కుమార్, ఇర్రింకి కృష్ణారావు, సత్య కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామం సర్పంచ్ అరుణ దంపతులు అభ్యర్థి సుభాష్ సమక్షంలో టీడీపీలో చేరిక!




**రామచంద్రపురం, మార్చి19(శ్రీచక్ర) :**

రామచంద్రపురం అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ సమక్షంలో ద్రాక్షారామం సర్పంచ్ అరంణ దంపతులు టీడీపీలో చేరారు.మంగళవారం రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఆమె భర్త కొత్తపల్లి వెంకట రామారావులు ద్రాక్షారామంలో వారో ఇంటివద్ద రామచంద్రపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. దీంతో అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ వీరిద్దని సాదరంగా ఆహ్వానించి టీడీపీ కండువాలు వేసి పార్టీలో చేర్చు కున్నారు. కాగా సర్పంచ్ అరుణ గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యర్థి నక్కా పద్మపై అరుణ విజయం సాదించారు.

## కళాశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశా

- అభివృద్ధి విషయంలో గ్రామస్తులు సహకారం మరువలేనిది.
- వర్ధినీడి సత్యనారాయణ(బాబ్జి) వీఇసి జూనియర్ కళాశాల ఇక వర్ధినీడి సత్యనారాయణ వి ఇసి ప్రభుత్వ జూనియర్ కళాశాల.



**వీరవాసరం, మార్చి19(శ్రీచక్ర) :**

వీరవాసరం ఎడ్యుకేషన్ సొసైటీ జూనియర్ కళాశాల ఇకనుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల గా రూపాంతరం చెందిందని యాజమాన్యం ,సెక్రటరీ, కరస్పాండెంట్ వర్ధినీడి సత్యనారాయణమూర్తి (బాబ్జి) తెలిపారు. కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 40 ఏళ్ల కిందట వీరవాసరం ఎడ్యుకేషనల్ కమిటీగా ఏర్పడి జూనియర్ కళాశాలగా నిర్వహిస్తున్న సమయంలో కళాశాలకు ఏర్పడిన ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని కమిటీ మొత్తం రాజీనామాలు చేసి కళాశాల పునర్నిర్మాణం నిమిత్తం గతంలో పాలకొల్లు ఎమ్మెల్యే వర్ధినీడి సత్యనారాయణమూర్తి (సత్యం) కి బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు..అప్పటినుంచి ఇప్పటివరకు వీఇసి జూనియర్ కళాశాల ఎంతో పురోగతి సాధించి ఇప్పటివరకు కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు సుమారు 10 కోట్ల విలువ గల భవనాలను, 28 లక్షల రూపాయలు నగదును ప్రభుత్వ జూనియర్ కళాశాల గా రూపాంతరం చెందిన ప్రభుత్వ ఖాతాలకు జమ చేశారని చెప్పారు.కళాశాలకు చేసిన సేవలకు గాను, నివాళిగా కళాశాలకు వర్ధినిడి సత్యనారాయణమూర్తి అండ్ వీరవాసరం ఎడ్యుకేషనల్ కమిటీ ప్రభుత్వ జూనియర్ కళాశాల గా పేరు మార్చారని చెప్పారు. కళాశాల పురవృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని వివరించారు .సమావేశంలో వి బలరాం ,సిహెచ్ ప్రభువరం, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**